THE ANDHRA PATRIKA-MADRAS

బందరుపట్టణ కాంగ్రెస్‌వాదులపై చర్యకు తూర్పు కృష్ణా సంఘ సిఫార్సు
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

ప్రభుత్వ లెవీ విధానంపట్ల రాష్ట్రంలోని ప్రజాసంఘాల అసంతృప్తి
—4 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 240 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 2-12-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

రాష్ట్రసంపాదనమార్గాన్వేషణకు అఖిలాంధ్రపరిషత్ సమావేశం

కాంచీలో మున్న శనివారంనాడు జరిగిన శాంతి మహోత్సవదినాల పవిత్రాస్థికల ఊరేగింపు రైలుమంచి దిగగానే అస్థికలను అశేష గౌరవమర్యాదలతో ఊరేగించి తీసుకొనిపోతున్న శాంతి మహాపురుషుల బృందం
(మరికొన్ని చిత్రాలు 3 వ పేజీలో)

బుద్ధుని సిద్ధాంతాలను యావత్తు ప్రపంచమూ అలవర్చుకోవాలి"

వివిధ సమస్యల పరిష్కారానికి వి బాగా ఉపయోగపడగలవని నెహ్రూ ఉద్బోధ

సాంచీ, నవంబరు 30 తథాగత బుద్ధుని ప్రేమ, కరుణ, సానుక్రోశం ఈ సిద్ధాంతాలను ప్రపంచం అలవరచుకోవడం మంచిదని, వ్యక్తిగతమైన సమస్యలను పరిష్కరించుకొనే విషయంలోనేమి, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుకోవలసిన సందర్భంలోనేమి, ఇవి బాగా ఉపయోగపడగలవని భారత ప్రధాని నెహ్రూ నేడిచ్చట జరిగిన ఒక మహాసభలో మాట్లాడుతూ అన్నారు

ప్రస్తుతం ప్రపంచం అనుభవిస్తున్న కష్టం, విస్ఫోటం యివ్వన్నీ మాని అనుభవిస్తూ జనం ఇవి ఎల్లకాలం ఇట్లాగే వుంటాయి గావున్నారా బాబూ అని చలించుతమైపోతున్నారు ఇక ఇప్పుడు ఒక ప్రపంచం ఏదో ఒక నిర్ణయం చేసుకొనవలసిన సమయంఆసన్నమైంది కత్తి తీసుకొని, ప్రపంచాన్ని దుఃఖంలో త్రోసి వేయడమో లేక పోతే బుద్ధభగవానుడు, గాంధీజీ పోతున్నడు చూపిన శాంతిమార్గాన్ని అనుసరించడమో అని నెహ్రూ అన్నారు

బుద్ధుడే చరిత్రలో ఒక యథార్థాన్ని తెలుపుతున్నది అదేమిటంటే యుద్ధాలవల్ల ఏసమస్యలు పరిష్కారం కావు గత రెండు యుద్ధాలనే తీసుకుందాం అని ఎన్ని సమస్యలను పరిష్కరించాయి? వేటిని పరిష్కరించలేదు పైగా అని తెచ్చిన బాధలతో లోకం చలించుతమైపోతున్నది అని ఆయన చెప్పారు

ఈసభకు కూడా బాబాపుగా 50 వేల మంది జనం వచ్చారు మహా మొగ్గాలమని అస్థి సంచయాన్ని కొత్త విహారంలో విశిష్టపిస్తున్న అవసరంగా జరిగిన ఉత్సవాలను, సభలను చూడడానికి ఈ జనం యిచ్చట కువచ్చారు వీరిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ప్రపంచానికి ఇంకా యుద్ధాలవల్ల, యుద్ధంలో ఒకర్ని జయించడం వల్ల చిరంతనమైన విజయం చేకూరదన్న సంగతి, ఒకవేళ అట్టి విజయం చేకూరినా, అది అల్పజీవి అన్న సంగతి ఇంకా తెలిసి రాలేదని అన్నారు నిజమైన విజయం మనుష్యుల హృదయాలను జయించడంలో వుంటుంది చుంపడంలో వుండదు అని నెహ్రూ ఉద్ఘోషించారు భారతదేశంలో వున్న మన సంప్రదాయాలు విభూతిమంతాలైనవి భవ్యమైనవి మనవైనా, ఈ యథార్థాన్ని విస్మరించకుండా వుండి, ప్రక్షుభితంలోకాంతికి వ్యాప్తికల్గడానికి చేస్తే చాలు అని అన్నారు

బుద్ధ సిద్ధాంతాలను ప్రపంచంలో వ్యాప్తిలోకి తీసుకురావడానికి బర్మా సిలోనువంటి బౌద్ధదేశాలు మనతో కలిసి పనిచేయగలవని తాను ఆశిస్తున్నట్లుగూడా ఆయన వ్యక్తంచేశారు ఈ సందర్భంలో అశోకుడి వృత్తాంతాన్ని, ఆయన ధర్మ సామ్రాజ్యాన్ని స్థాపించిన విధాన్ని వివరించారు ఆయన ఎన్నో యుద్ధాలు చేశారు ఒక యుద్ధంలో విజయం వచ్చిన వెంటనే కత్తిని పక్కనిపారేశారు నిజమైన విజయం కత్తితో రాదు అన్న జ్ఞానోదయానికు అప్పుడు కలిగింది (నేనెహ్రూ,

(2 వ పేజీ చూడుడు)

నందికొండ, పులిచింతల ప్రాజెక్టు స్థలాలు

మద్రాసు చీఫ్‌ఇంజనీరు పరిశీలన

జగ్గయ్యపేట నవంబరు 29 మద్రాసు చీఫ్‌ఇంజనీర్, వెంకటకృష్ణయ్యర్ గారు మూపరింటెండెంటు ఇంజనీరు పద్మనాభరావు, ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు మొన్న మధ్యాహ్నం ముక్త్యాలమీదుగావచ్చి, పులిచింతల డాం స్థలాన్ని పరిశీలించివెళ్ళారు ఇలాగే నందికొండ డాం స్థలాన్ని గూడా మాచి, ప్లానింగుకమిషనర్ వారికి యీ ప్రాజెక్టులకు సంబంధించి సాంకేతిక విషయాలను నివేదిస్తారని తెలుస్తున్నది (స్వ వి)

మోటారు బండ్లపై విపరీతపు పన్నులు

ప్రభుత్వాలవిధానంపైఎస్. కె.పాటిల్ తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 30 సామాన్య మనావుని ప్రధాన అవసరాలలో ఒకటైన ప్రయాణ సౌకర్యం అధిక వ్యయహేతువు కావడం అసమంజసం మన దేశంలో ప్రభుత్వాలు ఇంతవరకూ ఈ విషయంలో ఈ అసమంజస ధోరణినే అవలంబిస్తున్నాయి. పన్నులు అధికంగా విధించి ప్రయాణ సౌకర్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తున్నాయి ఇకనైనా మన ప్రభుత్వాలు ఈ ధోరణి వదిలి పన్నులను ఒక క్రమమైన, సమంజసమైన పద్ధతిని విధించాలి అని ఎస్ కె పాటిల్ అఖిల భారత మోటారు యజమానుల మహాసభకు అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు

మోటారు రవాణాపై మనదేశంలో విధించేటంత పన్నులు ప్రపంచంలో ఎక్కడా విధించడం లేదనికూడా పాటిల్ అన్నారు తర్వాత, రోడ్డు రవాణాను జాతీయం చేయడం ఇప్పట్లో పూర్తిచేయ పూనుకోరాదనీ, మరి 10 ఎండ్లవరకూ వాయిదా వేయాలనీ పాటిల్ అన్నారు ప్రభుత్వాలుతీరులోగా తాము స్వాధీనం చేసుకొన్నవాటిలో అనుభవం గడించి, తమస్థితిని పదిలపరుచుకోవాలన్నారు ముఖ్యంగా సామాను, వస్తువులరవాణా ఇప్పట్లో అపజేయకూడదనీ, జాతీయం చేసి నష్టపడినవారికి తగిన పరిహారం ఇవ్వాలనీ అన్నారు

ఆహ్వాన సంఘాధ్యక్షుడు గ్యానీ గుర్ముఖ్ సింగ్ ముఖాఫర్ జాతీయం చేసే విధానానికి తాము పూర్తిగా అనుకూలురేనని, అయితే ప్రభుత్వాలు ప్రత్యేకవ్యక్తులవద్ద బస్సులు మొదలైనవాటిని తీసివేసిన ఇచ్చి పుచ్చుకోవడమేకాక, వారికి వ్యాపారంలేకుండా చేసినందుకు వేరే తగినంత పరిహారం ఇవ్వాలనీ అన్నారు

హిందూస్థాన్ సామ్రాట్ మహారాజాధిరాజ్ నెహ్రూ

నవంబరు 30: హిందూస్థాన సామ్రాట్ మహారాజాధిరాజ్ జవహర్‌లాల్ నెహ్రూ అని నినాదంచేస్తూ గత రాత్రి ఒక దుకాణదారు ఒక రూపాయి కరెన్సీనోట్ల హారమును ప్రధాని నెహ్రూకు సమర్పించాడు

బుద్ధిజీవ్యుల అవశేషాల పునఃప్రతిష్ఠాపనోత్సవ సందర్భమున జరిగిన సంతిమ ప్రధాని దర్శించినప్పుడు దుకాణదారు ఆయనను ఈవిధంగా ప్రశంసించి పుష్పమాలా లంకృతునిగా చేశాడు రంగులేకుండా వనస్పతి అమ్మడానికి అంగీకరించవద్దని ఈ దుకాణదారు ప్రధానిని కోరాడు శుద్ధమైన నేతిలో వనస్పతి కలవకుండా చేయాలంటే దానికి రంగు వేయడం అవసరమని అతడు అన్నారు

డిసెంబరు 7న నగరంలో జరపడానికి నిర్ణయం

శ్రీ ప్రకాశం అధ్యక్షుడుగా ఏర్పాట్లు చేయడానికి ఉపసంఘ స్థాపన

మదరాసు, డిసెంబరు 1: సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు మార్గములను అన్వేషించుటకు ఈ నెల7వ తేదీన ఉ 11 గంటలకు నెం 38 మౌంట్‌రోడ్‌లో ఆంధ్ర దేశములోని వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజాహిత సంస్థల ప్రతినిధుల పరిషత్తు జరుపుటకు ఇవ్వాళ ఉదయం నగరంలోవున్న ఆంధ్ర మహాజనులు శ్రీ టంగుటూరి ప్రకాశంగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు

సమావేశమునకు శ్రీయుతులు స్వామి సీతారాం, బులుసు సాంబమూర్తి, తరిమెల్ల నాగిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గొతు లచ్చన్న, పాలి వెంకటాచలం చెట్టి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, మోటూరి హనుమంతరావు, లెఫినెంట్ కర్నలు శంకరశాస్త్రి, భాగవతులు లక్ష్మీనారాయణ బి ఎస్ కర్న, ఎన్నేని సుబ్రహ్మణ్యం, పంచాగ్నుల సూర్యనారాయణ, పడింపల్లి రామభద్రరాజు మోతే నారాయణరావు కర్లపాటి అప్పారావు (కన్వీనరు) హాజరయ్యారు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము కొరకు ప్రయోపవేశం చేస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములుగారి స్థితి రోజు రోజుకు హీనమైపోతున్న స్థితిని పరికించి ఆందోళన తెలుపుతూ సమావేశమైనవారు మరొకతీర్మానం చేశారు,

ఈ పరిషత్ను నెం 30 మౌంట్ రోడ్ లోని "ఇండియన్ రిపబ్లిక్" పత్రికా కార్యాలయమువద్ద జరుగుతుంది

శ్రీ కర్లపాటి అప్పారావుగారు సమావేశం ఏర్పాట్లు జరిపే ప్రతినిధులకు వసతిఏర్పాట్లు చేయుటకు అంగీకరించారు

ఇతరులను చేర్చుకొనుటకు అధికారమిస్తూ ఈక్రింది వారితో ఒక ఆహ్వాన సంఘమును కూడ ఏర్పాటు చేశారు

(1) శ్రీ టంగుటూరి ప్రకాశం (2) తెన్నేటి విశ్వనాథం (3) స్వామి సీతారాం (4) బులుసు సాంబమూర్తి (5) ఎన్నేని సుబ్రహ్మణ్యం (6) తరిమెల నాగిరెడ్డి (7) మోటూరి హనుమంతరావు (8) మోతే నారాయణరావు (9) పడింపల్లి రామభద్రరావు (10) గొతులచ్చన్న (11) గాడిచర్ల హరిసర్వోత్తమరావు (12) పాలి వెంకటాచలంచెట్టి (13) పంచాగ్నుల సూర్యనారాయణ (14) జలగం సుబ్రహ్మణ్యం (15) తాడిపల్లి శంకరశాస్త్రి (16) భాగవతుల లక్ష్మీనారాయణ 17 బి ఎస్ కర్న, (18) కర్లపాటి అప్పారావు (కన్వీనరు)

ఆహ్వానసంఘము రేపు 2 వ తేదీ ఉదయం 8-30 గంటలకు ఇండియన్ రిపబ్లిక్ పత్రికా కార్యాలయమువద్ద పరిషత్ ఏర్పాట్లు గురించి చర్చించుటకు సమావేశమౌతుంది

శ్రీ విశ్వనాథంగారి విజ్ఞప్తి

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇల్లా ఒకవిజ్ఞప్తి చేస్తున్నారు — "పరిషత్ జరుగవలసిన తేదీ అవ్యవధిగ నిశ్చయించ బడినందున ఆంధ్రదేశములోని వివిధపార్టీలు, సంఘాలు, ప్రజాహితసంస్థలకు ఆహ్వానం చేరుటకు వీలు కాకపోవచ్చును కనుక ఆంధ్రదేశములోని పార్టీలు, సంస్థలు ఈ పత్రికా ప్రకటనకే ఆహ్వానముగ స్వీకరించి డిసెంబరు 7 తేదీన జరిగేరాజులో జరుగనున్న పరిషత్‌కు తమ తమ ప్రతినిధులను పంపాలని విజ్ఞప్తిచేస్తూ పంపగలరని ఆశిస్తూవున్నాను"

లెజిస్లేచర్ కమ్యూనిస్టు పార్టీ తీర్మానం

లెజిస్లేచర్ కమ్యూనిస్టు పార్టీ శ్రీ పొట్టి శ్రీరాములుగారి ప్రాయోపవేశంపై ఈ క్రింది విధంగా తీర్మానం చేశారు -

"ఆంధ్రరాష్ట్ర పోరాటకై దీక్షిత

(2 వ పేజి చూడుడు

గాజాలో కమ్యూనిస్టుల అరెస్టు

ఈజిప్టు ప్రభుత్వాలపై కుట్రపన్నినట్లు ఆరోపణ

కైరో, నవంబరు 30: గాజాలో ఈజిప్టుకు ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్రపన్నిన నేరానికిగాను ఈజిప్టు సుప్రీం మిలిటరీ కోర్టులో రేపు తీర్పు వుంది కమ్యూనిస్టులు విచారణకు పెట్టబడతారు వీరు లీగ్ ఆఫ్ సేక్రెడ్ లిబరేషన్ అనే కమ్యూనిస్టు సంస్థకు చెందిన ప్రముఖసభ్యులు పాలస్తీనా నుంచి, ఈజిప్టు, సిరియన్ జోర్డాన్ సైన్యాలను వెళ్లగొట్టి దేశాన్ని పునరైక్యం చెయ్యాలని ఈ సంస్థ ఆశయం

కొరియాతీర్మానంపై సోమవారం రాజకీయ సంఘ చర్చ

పెద్దఎత్తున యుద్ధం ప్రారంభమయ్యే ప్రమాదం

ఐక్యరాజ్యకార్యాలయం, నవంబరు 30 కొరియా సమస్యా పరిష్కారానికి ఇండియా ప్రతిపాదించిన తీర్మానాన్ని గురించి చర్చ సాగించడానికి జనరల్ అసెంబ్లీ రాజకీయ కమిటీ రేపు సమావేశం అవుతుంది

చైనా ప్రభుత్వంతో భారత ప్రభుత్వం జరుపుతున్న రాయబారాలు, రేపు కమిటీ సమావేశం అయేలోగా పూర్తి కా నిపక్షంలో, శ్రీ వి కే కృష్ణమీనన్‌గారు చర్చను మళ్ళీ వాయిదా వేయవలసిందని కమిటీని అర్థించవచ్చు

కొరియా వ్యవహారాన్ని గురించిన చర్చను వీలైనంత త్వరలో సమాప్తం చెయ్యాలని కమిటీ సభ్యులపేక్షమంది తొందర పడుతున్నప్పటికీ, భారత ప్రభుత్వం జరుపుతున్న రాయబారాల ఫలితంగా సైనా పైఖరిలో మార్పు వచ్చే అవకాశం గనక ఏ రోజైనా కనపడితే, కమిటీ చర్చను మళ్ళీ వాయిదా వేయడానికి తొందరపెట్టి ముమ్మిది పాళ్ళు అంగీకరించవచ్చు వచ్చే తోస్తుంది

కామన్వెల్తు ప్రధానులతో ఈడెన్ చర్చలు

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ ఈ వారంలో కామన్వెల్తు ప్రధానులతో కొరియా సమస్యను గురించిన్నీ తదితర అంతర్జాతీయ సమస్యల గురించిన్నీ ఇష్టాగోష్ఠిగా సంప్రతింపులు జరుపుతారని తెలుస్తున్నది

ఆస్ట్రేలియా న్యూజిలాండ్ ప్రధానులైన మెంజీస్, సిడ్నీ హోలాండు పనికిక్ ప్రాంత రక్షణ ఏర్పాటుకు కల్పించటం విషయమై బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతారు

ఇది ఇలా వుండగా, ఇండియా పాకిస్థాన్‌లమధ్య దీర్ఘకాలిక వ్యాపార ఒడంబడిక ఒకటి ఏర్పాటు చేసుకొనే విషయమై భారత ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ సి డి దేశముఖ్ గారు పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధులతో ఇదివరకే సంప్రదింపులు ఆరంభించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది పాకిస్థాన్‌కు కొన్ని ఎగుమతి చేసే, దానికి వినిమయంగా ఆదేశంనుంచి జనుము దిగుమతి చేయించుకోవాలని ఇండియా ఉద్దేశిస్తున్నది. ఈ సందర్భంలో శ్రీ సి డి దేశముఖ్ గారు పాకిస్థాన్ ఆర్థిక శాఖామంత్రి మహమ్మద్ దాలీ, వాణిజ్య శాఖా మంత్రి ఘజన్ఫర్ రహమాన్ గారలతో విడివిడిగా సమావేశాలు జరిపినట్లు తెలుస్తున్నది.

కొరియాలో అమెరికా కర్తవ్యం

కొరియా సమస్య త్వరలో పరిష్కారం కానిపక్షంలో ఐక్యరాజ్యాలు కమ్యూనిస్టుల మీద వచ్చే ఆకురాతికాలంలో మళ్ళీ పెద్దయెత్తున యుద్ధానికి ఉపక్రమించవచ్చునని అనుకుంటున్నారు. పెకేటర్ స్టయిల్స్ బ్రిడ్జెస్ ముదలైన రిపబ్లికన్‌పార్టీనాయకులు కొందరు, కొరియాలో పెద్ద యెత్తున యుద్ధాన్ని ప్రారంభించాలని

(2-వ పేజీ చూడుడు)

మహాగుజరాత్‌ను వెంటనే స్థాపించాలి

ఆనంద్‌లో జరిగిన అఖిల గుజరాత్ పరిషత్ తీర్మానం

ఆనంద్, నవంబరు 30 మహాగుజరాత్ స్థాపనకు ఆందోళన సాగించేదేమి యిక్కడ సమాప్తమైన మహాగుజరాత్ పరిషత్తువారు ఏకగ్రీవంగా తీర్మానించారు

ఈ తీర్మానాన్ని శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ ప్రతిపాదిస్తూ మహాగుజరాత్‌ను యిదివరకెన్నడో ప్రత్యేక రాష్ట్రంగా చేయాల్సివుండేనని చెప్పియింకా యిలా అన్నారు. "ఆన్ని రాష్ట్రాలకంటె రెండుకుపన్నును మహాగుజరాత్ చెల్లిస్తున్నది ఐనప్పటికీ గుజరాత్ రేవులు, రోడ్లు అధ్వాన్నంగా వున్నాయి గుజరాత్ అభివృద్ధి పథకాలను పాతరవేసి వుంచారు మహాగుజరాత్ పరిపాలన మహాగుజరాత్ రాజధానినుంచి జరగకపోతే పరిపాలన అభ్యుదయ దాయకంగాను, సమర్థంగానూ వుండదు"

సూతనరాష్ట్రాలను నిర్మించే ఉద్యమాలకు జయంకోరి తీర్మానాన్ని సభవారు చేశారు

సౌరాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ హిమత్ లాల్ షుక్లాగారు అధ్యక్షోపన్యాసమిస్తూ మహాగుజరాత్ స్థాపనోద్యమాన్ని సాగించడానికి శాశ్వతమైనసంస్థ వుండాలని, ఇటి సంస్థను యేర్పరచడంలో విద్యార్థుల శక్తిని ఉత్సాహాన్ని సమీకరించాలని చెప్పి యింకా యిలా అన్నారు. మహాగుజరాత్ నిర్మాణాన్ని సంకుచిత రాష్ట్రదృష్టితో కోరడం లేదు మహాగుజరాత్ స్థాపితమైనప్పుడే గుజరాత్, సౌరాష్ట్ర, కచ్చిపరిగా అభివృద్ధి అవుతవి మన్నీగారి పైఖరి ఆశ్చర్యం కలిగిస్తున్నది ఇదివరలో ఆయన మహాగుజరాత్ స్థాపనమును సమర్థిస్తూ వుండెను ఈ పరిషత్తును యేర్పరచడానికి యిది సమయం కాదని ఆయన యిప్పుడు అంటున్నాడు"

వల్లభ విద్యానగర స్థాపనాచార్యుడు భాయ్ పటేల్, పార్లమెంటు సభ్యుడు శివరామ్‌మూర్తిస్వామి మహాగుజరాత్ స్థాపనమును సమర్థిస్తూ ఉపన్యసించారు

ఈ పరిషత్తుకు గుజరాత్, సౌరాష్ట్ర కచ్చిజాంగ్స్ నుంచి ప్రతినిధులు, కేరళ కర్ణాటక, హైదరాబాదుల నుంచి సోహార్ద ప్రతినిధులు విచ్చేశారు

ఐక్యకేరళ సమితి కార్యదర్శి శ్రీ నారాయణన్ ఉపన్యసిస్తూ దేశమంతటా వివాదగ్రస్తమైన ప్రాంతాల ప్రజల అభిప్రాయం కనుక్కోడానికి ఒకసంస్థను యేర్పరచాలని కోరారు మూతన రాష్ట్రాల్లో అల్పసంఖ్యాకులకు వారిభాష, విజ్ఞాన, ఆర్థికాభివృద్ధికి గారంటీ యివ్వాలన్నారు

ప్రజాసభ స్పీకర్ మాలంకర్, సౌరాష్ట్ర విద్యాశాఖామంత్రి, పార్లమెంటుసభ్యుడు శ్రీ లంక సుందరమ్, సర్దార్ పటేల్ కుమారుడు దాయాభాయ్‌పటేలు మున్నగువారు సభకు జయప్రదం కావాలని కోరుతూ సందేశాలు పంపారు

పాక్ ప్రభుత్వం మారకపోతే ప్రజలతిరుగుబాటు తప్పదు

మియాన్ ఇఫ్తికరుద్దీన్ ఉద్ఘాటన

కరాచీ, నవంబరు 30 పాకిస్థాన్ ప్రభుత్వం యథాపూర్వంగా ప్రవర్తిస్తే పాకిస్థాన్ పౌరులు శాసనోల్లంఘనం చేయక తప్పదని ఆజాద్ పాకిస్థాన్‌పార్టీ అగ్రనాయకుడు మియాన్ ఇఫ్తికరుద్దీన్ నేడిక్కడ హెచ్చరించారు

పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగిస్తూ ఇఫ్తికరుద్దీన్ ఇలా అన్నారు ప్రతి వ్యవహారంలోను - విదేశాంగ వ్యవహారాలు, దేశీయ వ్యవహారాలు, ఆర్థిక వ్యవహారాలు, ఆహార విధానాలు అన్నిలోనూ ప్రస్తుత పాకిస్థాన్ ప్రభుత్వం పప్పులో కాలేసింది ప్రభుత్వం మారడం అవసరము ఈ మార్పు సక్రమ పద్ధతులలో, ఎన్నికల ద్వారా రావాలి ఎన్నికలు స్వేచ్ఛగా, నిర్విరోధంగా జరిగే సూచనలు కనిపించక పోవడంవల్ల ప్రజలు రాజకీయ నిరోధమును అవలంబించాల్సిన అవశ్యకత కలగవచ్చు ప్రజలలో 100 కి 95 మందికి ప్రస్తుతం ప్రభుత్వంపై కోపం పుట్టింది

తూర్పు పాకిస్థానులకు పశ్చిమ పాకిస్థాను నంతటినీ ఒకే ఖండంగా చేయడం మీ అభిమతమా అని అడిగా పాకిస్థాన్ను స్వపరిపాలనకల భాషా ప్రయుక్త రాష్ట్రంగా విభజించడం తన అభిమతమని ఇఫ్తికరుద్దీన్ అన్నారు

కెన్యాసమస్య పరిష్కారం కాకపోతే 'వర్ణ' యుద్ధం తప్పదు

ఫెన్నర్ బ్రాక్వే తీవ్ర హెచ్చరిక

లండన్, నవంబరు 28 పార్లమెంటులోని కార్మికపక్ష సభ్యుడు ఫెన్నర్ బ్రాక్వే ఈ వేళ యిక్కడ ఒక బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ, కేన్యాప్రభుత్వం మౌమౌ సంఘంతోపాటు కికుయూ జాతిని కూడా నిర్మూలించి వేయాలని సంకల్పించుకొన్నట్లు వారి చర్యలవల్ల స్పష్టమౌతున్నదనీ, ప్రభుత్వం తన వైఖరిని త్వరలో మార్చుకోకపోయినట్లయితే, శ్వేతజాతీయులకు శ్వేతేతరులకు మధ్య ఘోరమైన యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం వుందనీ హెచ్చరిక చేశారు

నైరోబీలో అరెస్టులు

కేన్యా పోలీసులు నేటి రాత్రి నైరోబీ మార్కెటుమీద దాడిచేసి 426 మంది ఆఫ్రికన్లను అరెస్టుచేశారు

ఈ అరెస్టులు జరిగిన కొద్దిసేపటికి మార్కెటు నిప్పంటుకొని దగ్ధమైపోయింది అగ్నిప్రమాదానికి కారణం మాత్రం యింకా తెలియలేదు

జోమో కేన్యాటా ప్రభృతుల నేర విచారణ డిసెంబరు 8 వ తేదీన ప్రారంభం అవుతుంది

కమాండర్ మైఖేల్ జాన్ మాత్యను పురస్కరించుకొని యింతవరకు 7 గురు కికుయులు అరెస్టుచేయబడ్డారు.

సుడాన్ సమస్యా పరిష్కారం

కైరోలోని భారత, పాకిస్థాన్ రాయబారులతో బ్రిటిష్ రాయబారి చర్చలు

కైరో, నవంబరు 30 కైరోలోని బ్రిటిషు రాయబారి సర్ కాల్డ్ స్టీవెన్సు సూడాన్ సమస్య విషయమై యీ వేళ నుందు ఈజిప్టు విదేశాంగ మంత్రితోను ఆతర్వాత ఇండియా పాకిస్థాన్ రాయబారులతోను సంప్రతింపులు జరిపారు

జనరల్ నజీబ్ ప్రతినిధి మేజర్ హుస్సేన్ అబ్దీ ఈ వేళ భారతీయ రాయబారిని కలుసుకొని సూడాన్‌లో తాము నియమించగోరుతున్న అంతర్జాతీయ కమిషన్ నిర్మాణం విషయమై చర్చించారు

స్టీవెన్సన్ సూడాన్ విషయమై జనరల్ నజీబ్‌తో త్వరలో సంప్రతింపులు జరపనున్నాడు, ఈ సంప్రతింపులు తప్పక సఫలం అవుతాయనీ జనరల్ నజీబ్ ప్రతిపాదనలను బ్రిటన్ బలపరచగలదనీ పాశ్చాత్య పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

బియ్యం సప్లయి

అంబాలా, నవంబరు 30 పంజాబు ప్రభుత్వం దేశంలో కొరత ప్రాంతాలకు 70 వేల టన్నుల బియ్యాన్ని సప్లయి చేయడానికి అంగీకరించింది

ఇండియా తీర్మానాన్ని చైనా, కొరియాలు తిరస్కరించినవి

—మాస్కో రేడియో ప్రకటన

పారిస్, డిసెంబరు 1 కొరియాసమస్యా పరిష్కారానికి ఇండియా ప్రతిపాదించిన తీర్మానమూ, అమెరికా ప్రతిపాదించిన తీర్మానమూ ఒక్కటిగా వున్నాయనీ, ఇండియా తీర్మానం చైనీయులకు, కొరియన్లకు ఎంతమాత్రం అంగీకారయోగ్యంగా లేదనీ మాస్కోరేడియో ఈ వేళ వ్యాఖ్యానించింది

"యుద్ధ విరమణనుగురించి రష్యా చేసిన ప్రతిపాదనలను ప్రపంచ ప్రజలంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నారు రాజకీయ కమిటీలో గడచిన అయిదు వారాలుగా జరుగుతున్నచర్చలమట్టి, అమెరికా సామ్రాజ్యవాదులకు కొరియా యుద్ధాన్ని విరమించాలనే ఉద్దేశ్యం ఎంతమాత్రం లేదన్నట్లు స్పష్టమైందని కూడా మాస్కో రేడియో విమర్శించింది"

సదరీ రియాసత్‌కు అభినందన

జమ్మూ, నవంబరు 30 జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి తొలి పౌరుడుగా ఎన్నిక ద్వారా అధిపతి అయినందుకు యువరాజా కరణ్‌సింగ్‌ను అభినందిస్తూ జమ్మూ మహిళా జాతీయ మహాసభవారు నిన్న తీర్మానించారు సదరీ రియాసత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ వుంటుందని కోరి ఇచ్చారు

గంటల పంచాంగం

పంచదశి పంచమి మార్గశీర్ష బహుళ ప్రథమ
1952 సం॥ డిసెంబరు 2 మంగళవారం
సూర్యోదయం ప్రథమ తా॥ 6-11 రోహి ఉ॥ 7-28
సూర్యాస్తమయం ప 1-17 ల 2-57 కు
బహుళ ద్వితీయ డిసెంబరు 3 బుధవారం
బహుళ ద్వితీయ తా॥ 6-47 మృ ప 8-22
సూర్యోదయం తా॥ 5-18 ల 7-0 కు.

ఆంధ్రపత్రిక

ఓడలేయని యొకరింద్రుని పేరవలె
యుత్రియమగు తన మనంబున కగు జా
వొరులను నవిపేయుటకునికి వరాయణము
కరమదర్శనమును కెలన్-(మహాభారతము)

పంచదశి పంచమి మార్గశీర్ష బహుళ ప్రథమ
మంగళవారం

సాంచి సభ

మానవుడిలో ఏ మాత్రం మంచితనం, యుక్తాయుక్త విచక్షణ మిగిలివున్నా మొన్న సాంచీలో భారత మహాబోధి సంఘంవారు ఏర్పాటుచేసిన అంతర్జాతీయ బౌద్ధ మహాసభ జాతి విద్వేష, జాత్యహంకార భావాలతో ప్రపంచాన్ని పీడిస్తున్న ప్రబుద్ధులు ఒకసారి ఆత్మ పరిశోధన చేసుకోడానికి సహాయపడాలి ప్రపంచ శాంతి ప్రియులు ఈవిధంగా అభిలషించడం సహజమే అయినప్పటికీ, ఇది నెరవేరే అభిలాషకాదు భిన్న దృక్పథాలతో, మొండి పట్టుదలలతో ఉద్రిక్త పరిస్థితులు తెచ్చిపెట్టి అంతరంగిక కక్షల్లోనికీ, అంతర్జాతీయ సంఘర్షణకు దారితీస్తున్న ప్రపంచ నాయకులలో యుక్తాయుక్త విచక్షణ, సహనభావం సహజ ఔదార్యం లేకపోవడమే ఇందుకు కారణం.

బుద్ధ భగవానుని ముఖ్య అనుచరులైన సారిపుత్ర, మౌద్గలాయనుల పవిత్రాస్థికలను సాంచీ స్థూప సమీపంలోనే కొత్తగా నిర్మించిన చైత్యగిరి విహారంలో తిరిగి నిక్షిప్తం చేయడానికి ఏర్పాటుచేసిన ఉత్సవ మిది. చైనా, కాంబోడియా, ఇండోనీషియా, బర్మా, జపాన్ సింహళం మొదలైన దేశాల నుంచి ప్రతినిధులు హాజరై బౌద్ధ సిద్ధాంతాల విశిష్టతను మరొకసారి ఉగ్గడించారు ఎప్పుడో శతాబ్దంక్రితం లండన్ ప్రాచీన వస్తు ప్రదర్శనశాలకు తరలించిన ఈ అస్థికలను తిరిగి మాతృదేశానికి చేర్చడం, ప్రముఖ బౌద్ధ విహారంలో వాటిని భద్రపరచడం భారత మహాబోధి సంఘ రత్నోత్సవ శుభ సమయంలోనే ఈనాడు జరపడం విశేషం.

ఎప్పుడో రెండువేల సంవత్సరాల క్రితం స్థాపితమైన బౌద్ధమతాన్ని ఖండాంతరాలకు వ్యాప్తి చెయ్యడంలో భారత దేశం-ముఖ్యంగా ఆంధ్ర భూమి— అమోఘమైన కృషి చేసింది కృష్ణా, గోదావరీనదీ ప్రాంతాలలో బౌద్ధమత వస్తుల్లి నఆరోజులలో ఆంధ్రవైజ్ఞానికి రాయబారులు దేశ దేశాలకూ వెళ్ళి అమతప్రాశస్త్యాన్ని ప్రబోధించారు ఈ విషయంలో అమరావతి, ధరణికోట, నాగార్జునకొండ కేంద్రాలు ప్రత్యేకవిజ్ఞాన వీచికలను వెదజల్లిన విషయం చరిత్రలో విస్మరించరానట్టిది

బౌద్ధమతానికి ఏ దేశమైతే జన్మభూమో అక్కడే ఈనాడు అది క్షీణించినప్పటికీ, బుద్ధుడి సందేశాలవల్ల భారతీయులలో గాని, అది వ్యాప్తిచెందిన ఇతర దేశాలలోగాని విశ్వాసంనడలేదన్నదానికి సాంచీ సభ ఒక నిదర్శనం

స్వతంత్ర భారత పతాకంలో అశోకచక్రాన్ని ఏనాడు జాతీయ చిహ్నంగా ఆమోదించడం జరిగిందో, బుద్ధ సందేశాలవల్ల, అశోకుని ధర్మప్రబోధనలవల్ల నవభారత ప్రభుత్వం తన గాఢ విశ్వాసాన్ని మరొకసారి ఆనాడే ప్రస్ఫుటంచేసింది అందుచేతనే ప్రధాని నెహ్రూ మొన్న సాంచీ సభలో అశోకచక్రాన్ని భారత ప్రభుత్వం ఆమోదించడమన్నది సందర్భవశాత్తుజరిగిన పనికాదనీ, ప్రపంచ శాంతి సాధనకృషిలో బుద్ధుడు, అశోకుడు, మహాత్ముడు చూపిన మార్గాలను అనుసరించి వారి అడుగు జాడలలో నడవడమే తమధ్యేయమనీస్పష్టీకరించారు.

నేటి సంక్షుభిత ప్రపంచం శాంతికై పరితపిస్తున్నది. సాంచీ సభలోనే భారత ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ చెప్పినట్లు, ప్రపంచాన్ని మార్చాలంటే, మొదట మానవుడినిమార్చాలి మానవుడిలో మార్పుతీసుకురావడానికి బుద్ధుడి ఉపదేశాలకు మించిన మార్గం లేదు

గత ముప్ఫయి సంవత్సరాలలో రెండు భయంకరయుద్ధాలకు దారితీయడమే గాక, అణ్వస్త్రాలతో మరొక మహాసంగ్రామానికి దారితీస్తున్న నేటి ప్రపంచ నాయకులు బౌద్ధ సందేశాల ప్రాశస్త్యాన్ని ఎంతవరకు గ్రహించగల రన్నదే ప్రశ్న, ఒకవేళ పైకిగ్రహించినా వాటిని ఎంతవరకు ఆదరణలో పెట్టగలరన్నది మరొక పెద్ద ప్రశ్న

పెట్రోల్, కిరసనాయిల్ ధరల తగ్గింపు

నేటినుండే అమలులోనికి వస్తుందని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 30 పెట్రోలియమునుండి ఉత్పత్తిఅయ్యే ద్రవ్యాల ధరలు డిసెంబరు 1 నుండే తగ్గించడమైందని ప్రభుత్వంవారు నేడు ప్రకటించారు

8 గాలన్ల కిరసనాయిలు ధర లో తగ్గింపు ఒక అణానుంచి 8½ అణాల వరకు వుంటుంది మోటారు స్పిరిట్ ధరలు తగ్గుదల గాలనుకు అర్ధణానుంచి ఒక అణావరకు వుంటుంది (రెండు పట్టణాల్లో) ఆవియేషన్ స్పిరిట్ ధరలో తగ్గుదల గాలనుకు రెండు అణాలనుంచి 0-2-8 వరకు వుంటుంది వేపరైజింగ్ ఆయిల్ ధరలో తగుదల గాలనుకు 0-1-6 నుండి 0-2-0 వరకు వుంటుంది హైస్పీడ్ డీసెల్ ఆయిలుధర తగుదల గాలనుకు 0-1-8 నుంచి 0-1-9 వరకు వుంటుంది వైట్ డీసెల్ ఆయిలుధర తగ్గుదల టన్నుకు 26 రూపాయలనుంచి 29 రూపాయిలవరకు వుంటుంది ఫర్నెస్ ఆయిల్ ధర తగ్గుదల టన్నుకు 43 రూపాయిలనుంచి 46 రూపాయిల వరకు వుంటుంది.

ధరలు తగ్గిస్తూ ప్రభుత్వంవారు ఈ క్రింది ప్రకటన చేశారు లీబడాన్ నుంచి నూనెపట్టాయి ఆగిపోవడంవల్ల నూనెకొంపనీలు యితర దూరప్రదేశాల నుంచి నూనె తెప్పించాల్సి వచ్చింది. అవిపుష్కలంగా, దేశానికి కావలసినంత నూనె తెప్పించాయి కొనికంపనీలు హెచ్చు రవాణాఛార్జీలు భరించాల్సి వచ్చింది దాన్ని భర్తీచేయడానికి ప్రత్యేక చార్జీలద్వారా నూనెల ధరలు పెంచడానికి అనుమతించాము ఇటీవల రవాణాఛార్జీలు తగ్గించారు. ఇందువలను, అనుకూలమైన పరిస్థితులు యింకా కొన్ని వుండడంవల్లను ధరలు తగ్గించడం వీలయింది

స్వామిజీ ఢిల్లీప్రయాణం

హైదరాబాదు, డిసెంబరు 1. హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారు ఇవాళ విమానంలో ఢిల్లీ వెళ్ళారు స్వామిజీ పార్లమెంట్ సభ్యులు. పార్లమెంట్ సమావేశంలో పాల్గొనడమే కాక ఆయన నెహ్రూగారితోనూ, తదితర కాంగ్రెసు నాయకులతోనూ కాంగ్రెసుమహాసభకై ఇక్కడి జరుగుతున్న ఏర్పాట్లను గురించి ముచ్చటించనున్నారు ఆయన తిరిగి రేపటి నాడు తిరిగి వస్తారు. స్వ వి.

సిద్ధేశ్వరం ప్రాజెక్టు సభ

కర్నూలుజిల్లా నీటి పారుదల పౌరకార్యాల వృద్ధికి డిసెంబరు 11 వ ప్రతి కొండలో జరిగే సిద్ధేశ్వరం ప్రాజెక్టు సభను పబ్లిక్ వర్క్స్ మంత్రి నారారంగారెడ్డిగారు ప్రారంభిస్తారు.

బుద్ధుని సిద్ధాంతాలు: నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

పాదుశోకంతో సాధించిన విజయం స్థిరమైనదన్న విశ్వాసం ఆయనకు కుదిరింది బుద్ధుని ధర్మాలలో ఆయనకు, ఆభ్యుదయం, శాంతి, విభూతి గోచరించాయి. ఈ విషయం తిక్కన ప్రపంచం అంతకు చెప్పడానికి అంతటి నుంచి అశోకుడు పూనుకున్నాడు ప్రపంచచరిత్రలో ఇట్టి ఉదంతాలు ఇంకా చాలా వున్నాయి. యుద్ధంలో విజయాన్ని సాధించినవెంటనే విరక్తి కలిగి, తిమురు వున్న సర్వ మూత్యజించి, శాంతికోసం జీవితాలను అంకితం చేసుకున్న మహాపురుషులు చాలామంది కన్పిస్తారు అని ఆయన చెప్పారు.

భారతజాతీయ పతాకంమీద అశోకచక్రం, అశోకుని సింహలాంఛనం లాంఛనాలుగా గ్రహించడం, ఆలోచనలేక చేసినపని కాదని నెహ్రూ ఈ సభలో ప్రకటించారు. శాంతియందు ఆకాంక్షతో, ప్రజలను శాంతిసుఖంగానడవబలసిందని హెచ్చరించేందుకుగాను అనుకోనివాటిని లాంఛనాలుగా గ్రహించాం. భారతదేశం తన పూర్వీకులు దిద్దిన ఉజ్వల శాంతి పథంలో పడిచి ప్రపంచం ఎట్టి అఘాయిత్యానికి లోబడకుండా చేయడంలో తన శక్త్యానుసారం కృషిసల్పడానికి నిశ్చయించుకొని వుంది అని ఆయన చెప్పారు.

అంతేగాక ఈఅశోకచక్ర లాంఛనమైన ఈపతాకం ఇంకో విషయాన్ని గూడా స్పష్టంచేస్తున్నదని నెహ్రూ వివరించారు ప్రపంచంలోఏదేశంపట్లనుకకు విరోధంలేదు. అన్నిదేశాలపట్లనుకం స్నేహశీలంతో వ్యవహరిస్తాం. అని ఈపతాకం ద్వారా మనం స్పష్టం చేస్తున్నాం. ఇందులోవున్న ఇంకో విశేషం ఏమిటంటే, ఈదేశం అనుభవించిన భూతికాల చరిత్ర ఎంత ఉజ్వలమైందో ప్రజలకు జ్ఞాపకంచేస్తాట్టు చేయాలన్న సంకల్పం గూడా అందులో వున్నది. ఒక్కమాటతో చెప్పాలంటే, ఈ పతాకం గౌతమబుద్ధుడు, అశోకచక్రవర్తి, మహాత్మాగాంధి జీవితాలకు చిహ్నం ప్రపంచంలో శాంతిస్థాపనకు ఈదేశం చేసిన కృషికి ఈ పతాకం ఆభాణకం

ఈ దేశంలోపుట్టిన వేదాంతులు చెప్పిన బోధలు దిగంత పరిభ్రాంతాలయినట్టివని చెప్పడానికి, వారిని గూర్చి స్మరించడానికి ప్రపంచంలో పలుమూలలా ఇప్పుడుగూడా జరిగే సభలే తార్కాణం. ఇదంతా మన పూర్వులు ఎంతటి ఉజ్వలమూర్తులో, మన పూర్వచరిత్ర ఎంతటిఉజ్వలమో తెలియజెబుతున్నది.

హిందూదేశంలో బుద్ధుని ధర్మం ప్రజలను ఆకర్షించలేనిదేగా ఆకర్షించకపోవడం తనకు విచారంకలిగిస్తున్నదని నెహ్రూ అన్నారు అయితే ఇప్పుడు యీ సభలలో తిరిగి యీ ధర్మం మహాశక్తిలాగా విజృంభించగలదని, తిరిగిప్రపంచం తథాగతుని ధర్మాలను అవలంబించి, దుఃఖ వ్యక్తిని, బహుళ సంకట సమస్యలను పరిష్కారాన్ని పొందగలదని తనకు విశ్వాసం కల్గుతున్నదని అన్నారు.

ఈ ఉత్సవ సందర్భంలో బాటడానికి సీలోనునుంచి ఒక బోధి మొలకను తెచ్చారు ఇటి మొక్కనే ఒకప్పుడు భారతదేశం సీలోనుకు పంపించింది తిరిగి ఆ చెట్టు విత్తనంవల్ల జనించిన ఈ మొక్క ఇప్పుడు యిట్టపుడు వచ్చింది దీనితో బుద్ధుని సందేశంగా గూడా వచ్చింది దాన్ని మనం ప్రపంచం అంతకూ అందజేయాలి. అని నెహ్రూ ఆ మొక్కనుగూర్చి మాట్లాడుతూ అన్నారు

భారతదేశం సంకుచిత దృష్టిని అలవరచుకొని పాడైపోయిందని నెహ్రూ భావిస్తున్నారు ఇప్పుడు బాగుపడటానికి విశాలదృష్టి అలవరచుకోవాలని ఉద్బోధించారు.

శిశు విద్యావిషయమై పత్యేకశ్రద్ధ వహించాలి

ప్రధాని పండిత నెహ్రూ ఉద్బోధ

సాంచీ, నవంబరు 30 "దేశ భవిష్యత్తు ఉజ్వలంగా వుండాలంటే శిశువుల విషయమై తగినంత శ్రద్ధవహించడం అవసరము. భవిష్యత్ భారతములో వారు ప్రధానపాత్ర వహించవలసి వున్నది" అని ప్రధాని పండిత నెహ్రూ నేడు ఉద్బోధించారు

ఇక్కడికి ఆరుమైళ్లు దూరమువున్న భిల్సాలో శిశుమందిరానికి శంకుస్థాపన చేస్తూ ప్రధాని ఇలాఅన్నారు భవిష్యత్ భారత వ్యవహారములు నిర్వహించడానికి శీలసంపత్తి ధర్మనిరతి కలవారిని తయారుచేసే శిశువిద్యను మనం ప్రవేశపెటాలి. శిశువులకు బాల్యదశలో విషయగ్రహణ పూర్వం విశేషంగా వుంటుంది. వారికి సరియైన విద్యనెప్పి, వారిని వ్యక్తిత్వం కలవారిగా చేయాలి విద్యయనగా పుస్తకవిద్య, పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే విద్యమాత్రమే కాదు మంచి విద్యావిధానంలో పుస్తకాలు తక్కువగా వుంటాయి; ఆచరణ మూలకంగా నేర్చుకోడానికి యెక్కువప్రాముఖ్యం వుంటుంది. ఏ విద్యావిధానమైనా విద్యార్థుల శీలసంపత్తిని వృద్ధి చేసేవారు జీవితాన్ని ధైర్య స్థయిర్యాలతో యెదుర్కొనేట్లు చేసేదిగా వుండాలి విద్యావిధానాని కంతికికై ప్రాథమిక విద్య (చేతిపనులద్వారా విద్యనేర్పే పద్ధతి) మూలకందంగా వుండాలి శిశువుల నిర్నిరోధ ఆత్మవికాసానికి అవకాశాలు తక్కువగా వుండడం శోచనీయము. శిశువులను పెన్నిధిగా తలచి, వారి విషయమై శ్రద్ధ వహించాలి ప్రకాశవంతములయిన శిశువుల నేత్రాలలో ఉజ్వలమయిన దేశభవిష్యత్తు కాకుప్పడంగా కనిపిస్తున్నది ఏ విషయంలోను వారు తీసిపోయినవారుగా వుండకూడదు వారి అభివృద్ధికి సంపూర్ణావకాశం కల్పిస్తే ఏ సుగుణంలోనువారు మహాపురుషులు తీసిపోరు. దేశంలో విశ్వం అత్యవసరము, ఆత్మహితము, దేశహితము అయిన ఈ ప్రధానపాఠమును బాల్యదశనుండి వారికి నూరిపోయాలి"

మధ్యభారత్ ముఖ్యమంత్రి ప్రధానిని ఆహ్వానిస్తూ సర్వాత్మనా శిశువుల శ్రేయస్సును అభిలషించే మహాశయుడు ఈ నూతనసంస్థకు శంకుస్థాపనోత్సవం జరపడం సంస్థ భాగ్యమన్నారు

ఈ ఉత్సవంలో లేడీక్రిప్పు, మిస్ పద్మజా నాయుడుగారలు గూడా పాల్గొన్నారు. శిశువుల గౌరవాభిమందనాలను ప్రధాని స్వీకరించారు శిశువులకు పుష్పహారాలు పంచిపెట్టారు. ఈ హారాలతోసం శిశువులు ప్రధానిచుట్టూ మూగారు.

సాంచీ, నవంబర్ 30 ఇక్కడికి 8 మైళ్ల దూరమువున్న లతెర్ పూరు గ్రామంలో ప్రధాని ఒక రోడ్డునిర్మాణమును ప్రారంభిస్తూ దేశమును సర్వతోముఖంగా అభివృద్ధిచేసే కర్తవ్యము ప్రభుత్వంవారిమీద వున్నప్పటికీ యిట్టి ప్రజోపయోగకరములైన పనులలో ప్రజలు ఉత్సాహం చూపినిదే యేమో సాధించ వీలులేదని అన్నారు గ్రామపంచాయితీ ప్రజలనుండి వసూలుచేసిన ద్రవ్యంతో ఆరుమైళ్లు నిడివికల ఈ రోడ్డును నిర్మిస్తున్నది గ్రామస్థులు బిచ్చికంగా ఈ రోడ్డు నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొంటారు. శాలుగ్రామాలను కలుపుతుంది ఇట్టిపనులలో ప్రజల ఉత్సాహం చూపాలని, సహకరించాలని ప్రధాని ఉద్బోధిస్తూ పంచవర్షప్రణాళిక ప్రజలదని, దాన్ని జయప్రదంగా అమలు చేయడానికి ప్రజలు పూనుకోవాలని కోరారు

ఉదయగిరి గుహల సందర్శనం

పండిత నెహ్రూ నేడు మధ్యభారత్ లోని ప్రాచీన నగరం భిల్సాకు (దీనినోబిదిశానగరమనిఅనేవారు) సమీపంలో ఉన్న ఉదయగిరి గుహలను సందర్శించారు. భిల్సా ప్రాంచీకి 6 మైళ్ల దూరంలో ఉన్నది

గుప్త చక్రవర్తుల కాలంలో రాతిలో తొలచబడిన ఈ గుహలను ఆయన తిరిగి చూశారు. అనంతరం ఆ సమీపంలోనే ఉన్న హెలిడోరస్ స్తంభాన్నికూడా చూశారు 2 వేలసంవత్సరాల కిందట బిదిశానగరపురాజాస్థానానికి తక్షశిలనుంచి వచ్చిన హెలిడోరస్ అనే గ్రీకు రాయబారి విష్ణుదేవుని గౌరవార్థం కట్టించాడు దీని శిఖరం మీద గరుడవిగ్రహం ఉన్నది హెలిడోరస్ వైష్ణవమతం స్వీకరించాడు

ఈ స్తంభాన్ని చూసిన తరవాత పండిత నెహ్రూ ఆ దగ్గర ఉన్న ఒకగ్రామస్థునిఇంటికివెళ్లి యోగక్షేమాలను విచారించారు గుహలదగ్గర గ్రామీణ స్త్రీలు ఆయనకు జానపదగీతాలను పాడివినిపించారు.

కొరియా తీర్మానంపై రాజకీయ సంప చర్చ

(1 వ పేజీ తరువాయి)

ఐసెన్ హోవర్‌కు హెచ్చరిక చేస్తున్నారు. స్టయిల్స్ బ్రిడ్జెస్ అయితే కమ్యూనిస్టులమీద ఆటంబాంబును వైతం ప్రయోగించాలనీ, అంతేకాక చైనాకోస్తామీద దిగ్బంధన విధించాలనీ కూడా అంటున్నాడు ఈ సూచనలే కాక దక్షిణ కొరియా సైన్యాలను వృద్ధి చేయటం, జాతీయ చైనా సైన్యాలను కొరియా యుద్ధంలో పాల్గొన నివ్వటం, అవశ్యాచరణీయ సైనికులనూచిస్తూ, ఆయన "మెక్కార్థీ"లో ఇటీవల ఒక దీర్ఘమైన వ్యాసం వ్రాశారు

వాషింగ్టన్‌లోని అమెరికన్ సేనాధిపతులు మాత్రం యింతటి తీవ్రమైన వైఖరిని ప్రదర్శించడం లేదు. ఆటంబాంబును ప్రయోగించటం మిలిటరీ దృష్ట్యా చూచిన ఎంతమాత్రం సమర్థనీయంకాదని వారు హెచ్చరిక చేస్తున్నారు. అయితే వచ్చే ఆకుకాలు కాలంలో కమ్యూనిస్టుల మీద దండయాత్ర ప్రారంభించాలన్నంతవరకు వారుకూడా ఏకీభవిస్తున్నారు. జనరల్ ఐసెన్‌హోవర్ కొరియాకు రాగానే ఆయనకు ఘనమైన స్వాగతం యివ్వడానికి దక్షిణ కొరియా మంత్రివర్గం సమాయత్తపడి వుంది ఈ క్రింది అయిగు అంశాలతో కూడిన నివేదిక ఒకటి ఐసెన్ హోవరుకు సమర్పించబడతుందని తెలుస్తున్నది:—

ఒకటి, కొరియాను ఏవిధం చేత చైనాపరే ఏకీకరించితీరాలి

రెండు, విక్కకొరియాను దురాక్రమణ నుండి రక్షించడానికి తగిన ఏర్పాట్లు చెయ్యాలి

మూడు, అమెరికా దూరప్రాచ్యంలోని తక్కిన అన్ని దేశాలకంటే కొరియా విషయమై ఎక్కువశ్రద్ధ వహించాలి

నాలుగు, కొరియన్ సైన్యాలను అభివృద్ధి సైన్యాలి

అయిదు, కొరియాకు ఆర్థికంగాను, సైనికంగాను యితోధిక సహాయం చెయ్యాలి.

అఖిలాంధ్ర పరిషత్తు

(1 వ పేజీ తరువాయి)

హించి ప్రాయోపవేశం పాటిస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములుగారిఆరోగ్యస్థితి అపాయకరంగ ఉన్నందుకు మదరాసు రాష్ట్రపరిధిలోని ఆంధ్రకమ్యూనిస్టు సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

"భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికై ఛాంగాలుగ ఆందోళన చేస్తున్న ఆంధ్రప్రజల న్యాయవాంఛను మాటే మాటికి నిరాకరిస్తూ ఆపేక్షదుస్సంఘటనలకు దారితీస్తున్న ప్రభుత్వదర్పాన్ని ఈ మహాపోరాటంలోనూ తీవ్రంగ గర్హిస్తున్నారు"

"ఇప్పటికే బాధితులైన ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని తక్షణం ప్రత్యేకంచాలన్న ప్రజాభీష్టను ఆమోదిస్తూ ప్రభుత్వం విప్పవమైన ప్రకటన చేయాలని అలా రాష్ట్రాన్ని ప్రత్యేకంచడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని యీ సమావేశంవారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూవున్నారు"

"ఆంధ్రప్రజల ఆందోళనను పాటించక ఆంధ్రప్రజా వాంఛను లక్ష్యపెట్టక ప్రభుత్వం మొండికేస్తే ప్రాయోపవేశదీక్ష కొనసాగిస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములుగారికి ఏ నిమిషములోనైనా ప్రాణాపాయం సంభవించవచ్చునని అట్టి ప్రమాదం సంభవిస్తే దానికి ప్రభుత్వమే బాధ్యతవహించవలసి వస్తుందని, ఆంధ్రప్రజల కోపాగ్నికి మరింత గురికావలసి వస్తుందని ఈ సమావేశంవారు ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నారు"

పొట్టి శ్రీరాములుగారి స్థితి

80 వ తేదీన శ్రీరాములు గారిని పరీక్షించిన వైద్యులు చేసిన ప్రకటన సారాంశమిది నిన్న డోసు పళి పల్సార్మల్ పెంపరేచరు రావడంలో వారిస్థితి మరింత ఆందోళనకరంగా పరిణమించింది. శరీరంలో ఉన్న పుష్టి బాగా తగ్గిపోయి 119 ల నుంచి 94 పౌన్లకు వచ్చింది ఆయన పాతికపౌన్లు తగ్గారు. ఎక్కువసార్లు ఉమ్మివేస్తున్నారు హృదయస్పందనం అన్నివైపుల బలహీనంగా ఉంది ఆయన వినికిడి శంఖధ్వని హీనంగా ఉంది

సంజీవరెడ్డిగార్కి ప్రకాశంగారి వర్తమానం

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారిని వెంటనే మద్రాసు రావలసిందిగా, వారికి ఉనికి అవసరమని టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఢిల్లీకి తంతిని పంపించారు

తాము పూర్వం అనుకున్న మేరకు పరిషత్సమావేశము జరుపవలసి ఉన్నదనీ, ఉపవాసాన్ని గూర్చి తమ ఉద్దేశాల వ్యక్తిగతి అవి ప్రాయాలూ బహిరంగా అయి బాంబోళనకరంగా పరిణమిస్తున్న శ్రీరాములు గారి ప్రాణరక్షణ సత్వర చర్యతీసుకోవడం అవసరమనీ పంతులుగారు సంజీవరెడ్డి గారికి వేరు లేఖగూడా వ్రాశారని తెలుస్తోంది.

ప్రకాశంగారు సంజీవరెడ్డిగారి సుంచి సమాధానాన్ని నిరీక్షిస్తున్నారు

పండిత నెహ్రూకు తంతులు

తేనాంపేట ఆంధ్ర సేవాదళం, ఆంధ్ర వ్యాయామ సమాజం, పీసీ కార్మిక సంఘం వారలు ఆంధ్రరాష్ట్రమును వెంటనే ఏర్పాటుచేసి పొట్టి శ్రీరాములుగారి ప్రాణాలను కాపాడ వలసిందిగ భారత ప్రధాన మంత్రికి తంతులు పంపినట్లుల తెలుపుతున్నారు. ఉదయం వ్యాయామసంఘ సభ్యులు ముద్దాన సింహాచలం, జి ఎస్. మూర్తిగారల యాజమాన్యాన మాంబళం, తేనాంపేట వీధులలో రాష్ట్ర గీతాలు పాడారు.

శ్రీ కమలనయన్ బజాజ్

ఆంధ్రకు వెళ్ళడం లేదు

న్యూఢిల్లీ, నవంబర్ 30 లోకసభ ప్రకటించబడినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను పరిశీలించడానికై శ్రీ కమలనయన్ బజాజ్ ఆంధ్రదేశానికి వెళ్ళడంలేదని తెలుస్తున్నది ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలలో ప్రస్తుతం విచారించవలసిన విషయాలేవని ఒక అధికారి కాంగ్రెసు వాయకుడన్నారు (స్వ వి)

శ్రీ శంకర రావుదేవు ప్రసంగం

దక్షిణాదిన భూమి దానమద ఉద్యమ నిమిత్తం, కాలిపడకను పంపారం చేస్తున్న సర్వసేవ సంఘ కార్యదర్శి శ్రీ శంకర్ రావు దేవుగారు రేపు 2 వ తేదీ సాయం 6-15 గంగోకల హాలులో ప్రజా వ్యవహార సంఘసభ్యుల సభయందు ప్రసంగిస్తారు

కి. శే. దినవహి హనుమంతరావు గారు

రాజమండ్రి, నవంబరు 29. చాలకాలము క్రిందటనే దేశపరి జిల్లాకాంగ్రెసు సంఘములోనూ - రాజమండ్రి తాలూకా కాంగ్రెసులోనూ సభ్యుడుగావుండి - తాలూకాకాంగ్రెసు ఉద్యమములో ప్రముఖపాత్ర వహించి నటువంటి, ఉండేశ్వర పురవాస్తవ్యులు శ్రీ దినవహిహనుమంతరావుగారు 26వ తేదీ సాయంత్రము 4 గంటలకు స్వగ్రామములో మరణించారని తెలుపుటకు విచారించుచున్నాను వయస్సు 86 సం॥ లు వీరికి యిద్దరు కుమార్తెలు-యిద్దరు కుమారులు గలరు. (స్వ వి.)

నగరంలో వర్షం

మదరాసు డిసెంబరు 1 నిన్నరాత్రి 2 గంటలకు పూర్వం అడపాతడపా నగరంలో వర్షంపడ్డది. నిన్న సాయంత్రం కొద్దిగా జల్లుపడింది. నవం 29 సాయంత్రం 5-30 నుండి 30 వ తేదీ మధ్యాహ్నం 11-30 గంటలవరకు 1 35 అంగుళాల వాన పడింది నిన్నరాత్రి 2-30 గం॥ వరకు 1. 1 అంగుళం వాన వర్షించింది,

రెడ్ హిల్సు ప్రాంతంలో 1 22 అంగుళాల వర్షంపడింది

నిన్న ఉదయం 8-30 నుండి యీవాళ ఉదయం 8 30 గం వరకు 24 గంటలలో మదరాసునందు 4 49 అంగుళాలు సుమారు 10 దుక్కుల వాన పడింది.

పల్లవుప్రాంతాల పరిశీలన

మదరాసు, డిశంబరు 1 మదరాసు కార్పొరేషను కమిషనరు శ్రీ సి వరసింహం, డిప్యూటీ కమిషనరు పెప్పలు ఇంజనీరు, మున్నగువారు యీవాళ నిన్న నగరంలో వర్షనీటిలో మునిగిపోయిన పలుపల్లపు ప్రాంతాలకువెళ్లి అక్కడ గుడిసెలలో ప్రవహించిన కారణమున ఆకచాట్లకులోనైన ప్రజను చుట్టుప్రక్కలగల కార్పొరేషను పాఠశాలలకు మార్పించి సహాయపడ్డారు రాయపురం పల్మెరాకుప్పం బజార్ కుప్పం, అమరాజకుప్పములలో నీటిలో మునిగిన గుడిసెవారికి యీరీతిగా ఆశ్రయము భోజనములకు ఏర్పాటుచేసి సహాయం చేశారు నిన్న 250 మందికి, యీవాళ 480 మందికి భోజనము పెట్టారు. ప్రయసు వాక్కం హాటింగ్ గ్రౌండు, తండియార్పేట హాటింగ్ గ్రౌండులో వర్షం నీళ్ళు నిలిచిపోయినందున ఫైర్ ఇంజన్ల సహాయంతో నీటిని తోడివేయటానికి ఏర్పాటుచేశారు

నిన్న జనరలు ఆసుపత్రిలోపల 50 యేండ్లవాడు పెరంబూరులో 80 యేండ్లవాడు రోడుపక్కనాగల బాట మీదనే వర్షంలో పడుండి తడిసిపోయినకారణంగా స్పృహ లేకపడిపోయారు వారిని జనరలు ఆసుపత్రి లోచేర్చారు

మూతపరం హైరోడ్డులో పెమన్ ఆశీ 20 యేండ్లవాడు పనూరుండే ఒక విద్యుత్ స్తంభమును తాకగా విద్యుత్ తాకిడిమూలాన మరణించాడు

రెడ్ హిల్సు చెరువులో యీదివరం నీటిమట్టం 88, 78 అడుగులు అయియున్నది-నిన్న 88 0 1 అడుగులుండింది.

వాతావరణము

పూనా, డిశంబరు 1. నిన్న ఏర్పడిన తుపాను బాగపట్నంవద్ద కోకానాడ దాటి మలబారు సమీపమున బలహీనమయింది. దానివల్ల తమిళనాడులోను మైసూరు కొచ్చిన్ ప్రాంతాలందును వర్షం బాగాకురిసింది. మలబారు దక్షిణ కొనరాలందు స్థానికంగా ఉండింది ఆంధ్రదేశంలోను రాయలసీమయందును కొద్దిచోట్ల వర్షంపడ్డది డిసంబరు 3 వ తేదీసాయంత్రంవరకు తమిళనాడు దక్షిణాన మలబారు, దక్షిణకనరా, తిరువాంకూరు, కొచ్చిను లందు వర్షం విస్తారంగా ఉండునని రాయలసీమలో కొద్దిగా వర్షించునని సూచనకలదు

సముద్రంలో స్త్రీ శవం

మదరాసు డిశంబరు 1 నిన్నటి రోజున సెంటుజార్జ్ ఎదురుగా సముద్రంలో 40 యేండ్ల ఆడదానిశవం కొట్టుకొనివచ్చింది ఆ శవాన్ని పోలీసులు శవ పరీక్షాస్థలానికి పంపారు.

చెన్నరాష్ట్ర సహకారమహాసభ

మదరాసు, నవంబరు 29: చెన్నరాష్ట్ర సహకార యూనియన్ యాజమాన్యమున 29 వ చెన్నరాష్ట్ర సహకార మహాసభ డిసెంబరు 20, 21 తేదీలలో పద్మయ్యప్ప కళాశాలవద్ద జరుగుతుంది పార్లమెంటు సభ్యుడు శ్రీ శ్యామనందన్ సహాయ్ అధ్యక్షత వహిస్తారు

ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారి సభను ప్రారంభిస్తారు. సహకార మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు సహకార మహాసభను ఎదురచేస్తారు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం॥ శ్రీ॥ టి. ఎ. రామలింగంచెట్టియార్ చిత్రపటమును ఆవిష్కరిస్తారు డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ రీపర్శిమల ప్రదర్శనమును ప్రారంభిస్తారు.

విజయ స్మారకస్థూపం

మదరాసు, నవంబరు మదరాసు కార్పొరేషన్ త్వరలో సౌత్ బీచ్‌రోడ్ లోనున్న విజయస్మారక స్థూపమును నిర్వహణనిమిత్తము మిలిటరీ అధికారులకు అప్పగిస్తారు

స్మారకస్థూప నిర్వహణను మిలిటరీ అధికారులకు అప్పగించాలని 1951 ఫిబ్రవరిలో మేజరు జనరలు రుద్రగారు సూచించారు పీటీకమునిల్ అర్బోబరులో ఆమోదించింది, తిపబ్లిక్ అధ్యక్షుడు, మదరాసు ప్రభుత్వము కూడ ఆమోదించారు డిసెంబరు 4 తేదీన ప్రత్యేకోత్సవంజరిపి మేయరు శ్రీ టి చంగల్వరాయన్ స్మారక చిహ్న నిర్వహణబాధ్యతను మదరాసు ఏరియాకమాండర్‌కు అప్పగిస్తారు. ఈ స్మారకస్థూపమును 1936 లో

బందరు కాంగ్రెసువాదులపై చర్య: తూర్పు కృష్ణా కాంగ్రెసు శిఫార్సు

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెసు వ్యతిరేకంగా పనిచేసినఫలితం

బందరు, నవంబరు 29 ఈ పురపాలక సంఘపు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకముగా పనిచేసినందుకు శ్రీయుతులు పెదపింగళి వాగేశ్వరరావు, చిన్నకోట ఉదయ భీమరాజుగారలపైనా మూడవవార్డులో కాంగ్రెసు అభ్యర్థికి పోటీచేసి నందుకు తాతేపల్లి హయగ్రీవరావుగారి పైన క్రమశిక్షణ చర్య తీసుకోవలసినదిగా తూర్పుకృష్ణా జిల్లాకాంగ్రెసు కార్యవర్గంవారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘమువారికి శిఫార్సు చేశారు.

మొన్న 26 వ తేదీ మధ్యాహ్నం, పామర్రు ట్రావెలర్స్ బంగాళాలో శాసనసభ్యుని పూర్ణ మల్లిఖార్జునుడిగారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది

మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేసినందుకు క్రమశిక్షణచర్య ఎందుకుతీసుకోకూడదో సంజాయిషీ యివ్వవలసిందిగా లోగడ పై ముగ్గురిని కోరగా, పెదపింగళి వాగేశ్వరరావుగారి వద్దనుండివచ్చిన సమాధానాన్ని సమావేశంలో చదివి పై ముగ్గురు, కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారని కార్యవర్గంవారు అభిప్రాయపడి వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వారికి సిఫార్సు చేశారు.

మద్రాసు శాసనసభకు జరిగిన జనరల్ ఎన్నికలలో, కాంగ్రెసు కీలక స్థానాల్లో ఉండిగూడా, కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకముగా పనిచేసిన వారిపైచర్య తీసుకోవలసినదిగతూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యర్యమున జరిగిన రెండుమూడు కార్యకర్తల సమావేశములలో తీర్మానించి పంపినప్పటికీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘమువారు మౌనీభావము వహించినందు కే, మునిసిపలు ఎన్నికలలో కొంతమంది కాంగ్రెసువాదులు, కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేయుటకు సాహసించడం జరిగిందని కార్యవర్గంవారు యీతీర్మానంలో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

బందరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు విజయమునకు ఎక్కువగా కృషి చేసిన శ్రీయుతులు చిన్నకోట రామలింగం (ప్రచార ఉపసంఘ అధ్యక్షుడు) జిల్లాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి యేలేశ్వరపు కృష్ణమూర్తి, నాయుడు వాగేశ్వరరావుగారలను సమాబంపేట బుర్రకథబళం బాలికలను అభినందిస్తూ తీర్మానించారు

పంట తక్కువపండే గ్రామాలలో ధాన్యం లెవీని నిర్ణయించే అధికారము కలెక్టర్ల కొప్పగబడినట్లు తెలియుచున్నది. రైతులకు ఏవిధమైన యిబ్బంది కలగకుండా ఉదారభావముతో లెవీని నిర్ణయించవలసిందిగా జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించారు

ఇతర తీర్మానాలు

కడచిన మూడుసేలల జమాఖర్చులు ఆమోదించారు. జిల్లా కాంగ్రెసు తరఫున ఉదారంగా విరాళములిచ్చిన పీరమాన వెంకటగంగాధరరావు (1000/-) కొల్లి కోటేశ్వరరావు (500/-) గారలను, నిడుమోలు రైసుమిల్లువారిని, యితర గ్రామస్థులను అభినందించారు.

తాలూకా పట్టణకాంగ్రెసు సంఘముల జమాఖర్చులను పరిగణించి విధేయక తయారుచేయుటకు మండలి వెంకటకృష్ణారావుగారిని నియమించారు ఆగస్టు 10 వ తేదీన జిల్లాకాంగ్రెసు కార్యకర్తల సమావేశపు తీర్మానాను సారం ఫిర్కా కాంగ్రెసు కార్యకర్తల తాత్కాలిక కమిటీలను నియమించుటకు నిశ్చయించారు

ఎస్టేట్లరద్దు చట్టంక్రింద జరిగే పరిష్కారంలో ఎస్టేటు దార్లకు, ఎస్టేటు రైతులకు కలిగే వివాదములకు రైతుల పక్షమున తగు సలహాలిచ్చుటకు తదితర సహాయం చేయుటకు శ్రీయుతులు కొడాలి ఆంజనేయులు (అధ్యక్షుడు) పునుకొల్లు వెంకట సీతారామాంజనేయులు గార్లతో ఒక ఉపసంఘాన్ని యేర్పాటుచేశారు మిరి ముగ్గురు పక్ష్యులను కోఆప్టు చేసుకొనుటకు అధికారమిచ్చారు.

అధికాహారోత్పత్తి సంఘం కృషి

చిత్తూరు జిల్లాలో

చిత్తూరు, నవంబరు 29. చిత్తూరు జిల్లా అధికాహారోత్పత్తి సంఘంవారు ఈ జిల్లాలో ఇంతవరకు చేసినకృషిని వివరిస్తూ ఒక నివేదిక ఈ నెల 28 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకరరావు నాయుడుగారి అధ్యక్షతన జరిగిన సైన్ సంఘ సమావేశంలో వివరించబడ్డది. శ్రీ ఎం బలరామరెడ్డి, పి చిన్నమరెడ్డి, పి. తిమ్మారెడ్డి, ఆర్ నాదమునిరెడ్డి ప్రభృతులు అనేకమంది సమావేశానికి హాజరయినారు

జిల్లాలో ఔను పరిస్థితుల నెదుర్కొనడానికి శ్రీ తిమ్మారెడ్డిగారు కొన్ని సూచనలు చేశారు. ఈ సంఘంవారి కృషి ఫలితంగా జిల్లాలో రెండు లక్షల ఎకరాల భూమిలో రాగులు, సజ్జలు, జొన్నలు, వరి మొదలయినవి సాగుచేయ జుడుతున్నట్లు, 1,400 మంది రైతులకు ఈ సంఘంవారు అప్పు లిచ్చినట్లు, వ్యవసాయోపకరణాలు తక్కువ ధరలకు రైతులకు సప్లయి చేయడానికిగాను వ్యవసాయ శాఖాధికారివద్ద 5000 రూపాయలు ఉంచబడినట్లు ఆ నివేదికలో పేర్కొనబడ్డది

అటవీసంపదభివృద్ధి

రాయదుర్గం నవంబరు 27. నిన్న పాయంత్రి పంచాయితీబోర్డు ఆఫీసులో రాయలసీమ కరవు కిష్టం సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ గోవిందనాయకరుగారు ఆడవుల ప్రాముఖ్యత విషయంగా కూలంకషంగా ఉపన్యసించారు నిర్మాణాత్మకంగా గ్రామ కమిటీలు ఏర్పరిచి గ్రామాలలో విత్తనము సేకరించి పంచవత్సరమునకు ఒక మారు వీటిని కొండలయందు, అడవులయందు వెదజల్లితే తిప్పనిపరిగా అడవులు వృద్ధియగునని చెప్పారు తదుపరి నిష్పాణిగారువుపన్యసిస్తూ ఇప్పటి అడవులు గవర్నమెంటువారి నిరత్యోగం వల్ల యేవిధంగా దెబ్బతిన్నదీ, అటు తరువాత బొగ్గుబస్సులకొరకు ఎలా నాశనమైనదీ వివరించారు.

శ్రీయుతులు శ్రీనివాసప్పశెట్టి, ఆర్ పద్మనాభం, అనూరు టీబళాచార్యులుగారలుకూడా ప్రసంగించారు అధ్యక్షులు సూచన ననుసరించి శ్రీ ఆర్ యస్. బసవనగౌడుగారు విత్తనములు సేకరించు కమిటీకి అధ్యక్షులుగాని యున్నారు.

శ్రీ బసవనగౌడుగారి, వందనములతో సభముగిసెను. (స్వ వి)

నారగింటిపాలెం రైతుమహాసభ

చిత్తూరు, నవంబరు 29 ఈనెల 26వ తేదీన నారగింటిపాలెం రైతు మహాసభ శ్రీ కె. జి సుబ్బరాజుగారి అధ్యక్షతన జరిగింది ఔనుపరిస్థితులవల్ల రైతులు కూలీలు నారగింటిపాలెంలో పడుతున్న అగచాట్లను అధ్యక్షులు తమ ప్రసంగంలో వివరించారు గంజి కేంద్రాలు క్రమంగా పడుపబడనందువల్ల దాటిని ఆపివేసి అందుకుబగులు రైతులు పేదలకు గింజలిచ్చే కార్యక్రమం అమలుజరపాలని ఆయన సూచించారు తర్వాత ఆంధ్ర కృషికార్ లోక్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ రాజగోపాల్ నాయుడుగారు తమ ప్రసంగంలో రైతుల పేట దుస్థితిని వివరించి తమ పార్టీని బలపరిస్తే ఆబాధలన్నీ తొలగగలవన్నారు.

చిత్తూరు

సామర్లకోట కంట్రోలు రు	88-15-10
ఉయ్యూరు కంట్రోలు రు	88-7-11
ఉయ్యూరు రు.	89 8-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిసెంబరు 1 ఇవాళ స్థానిక మార్కెట్‌లో వండి బంగారం ధరలు విలకడగా వున్నవి.

వండి (100 తు)	147-4 0
బంగారం (1 తు)	80-12-0
సావరిన్	58-8-0

కలకత్తాధరలు 147-1-0; 81-12-0, సావరిన్ 59-0-0

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైద్రాబాద్, డిసెంబరు 1.

బంగారం తు 1-కి	93-0-0
వండి 100 తు.	178-0-0
పసుపు పల్లా	87-55
పెసలు	54-0-0-57-8-0
కందులు	51-0-0, 57-0-0
మినుములు	58-0-0, 63-0-0
లంకెలు	55-8-0-56-8-0
ఉలవలు	45-0-0
కందిపప్పు పెద్దది	70-75
కందిపప్పు చిన్నది	66-70
పెసరపప్పు	78-79
పేరుశెనగపప్పు	85-86
మినప పప్పు	68-70-0-0
ఆముదాలు	65-67
మిర్చి	84-4-0-77-0-0
కుసుమలు	55-0-0 105-0-0
ధనియాలు	0-0 58-12-0
ఆవాలు	10-8-0 11-0-0
ఉల్లిగడ్డలు	12-12-4-0
నువ్వులు	70-6-0-80

మహాస్థవిరుల పవిత్రాస్థిల పాత్రతోసహా సాంచీలో రైలు దిగుతున్న డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, భారత ఉపాధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణన్ గార్లు

మహాస్థవిరులకై నేల నాలుగు దెరగులనుంచి వచ్చిన పలువురు బౌద్ధభిక్షువులు, లామాలు. కుడిచివరనున్నవారు డా॥ రాధాకృష్ణన్ గారు.

భారత ప్రధాని పండిత నెహ్రూకూ, బర్మా ప్రధానికీ బౌద్ధభిక్షువుల అఖండ స్వాగతం

బౌద్ధ మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తున్న భారత ఉపాధ్యక్షులు డాక్టరు యస్ రాధాకృష్ణన్ గారు. పెనుక భారత ప్రధాని నెహ్రూ, బర్మాప్రధానులు ఆసీనులై యున్నారు

బందరు మోటార్ వర్కర్ల యూనియన్

విజయవాడ కేంద్రసంఘంతో తెగతెంపులకు ఆలోచనలు

బందరు, నవంబరు 25 కృష్ణాజిల్లా మోటారు వర్కర్ల యూనియన్ బందరుశాఖయొక్క సర్వసభ్య సమావేశం క్రితం బుధవారం రాత్రి బుట్టాయపేటలో శ్రీ పరుచూరి బాలకోటయ్యగారి అధ్యక్షతన జరిగినది. విజయవాడ కేంద్రసంఘంయొక్క కార్యకలాపాలను పరిశీలించడానికై లోగడ నియుక్తమైన ఉపసంఘం తరఫున కొందరు శాఖ సహాయకార్యదర్శి శ్రీ సి హెచ్ బ్రహ్మానందరావుగారు తమ నివేదికను సమావేశం వారికి సమర్పించారు.

కేంద్ర యూనియన్ నామమాత్రం గావ్యవహరిస్తున్నదనీ, శాఖా సంఘాలకు దానివల్ల కలిగే ప్రయోజనాలేమీ లేవు గనుక బందరు సంఘం విజయవాడ కేంద్రసంఘానికి శాఖాసంఘంగా నుండటం నిరుపయోగమనీ ఇకముందు బందరు సంఘం విజయవాడ సంఘానికి చెల్లించవలసిన సభ్యత్వ రుసుమును ఆపివేయడం సమంజసమనీ ఆ నివేదికలో పేర్కొనబడింది

తరువాత ప్రధాన కార్యదర్శి శ్రీ గూడూరు బాలకోటయ్యగారు సంఘ వ్యవహారాలలో అజాగ్రత్తగా వుంటున్న విషయము, తత్ఫలితంగా సంఘానికి కలిగిన నష్టాలను గురించి తీవ్ర విమర్శలు జరిగినవి. తదనంతరం ఈ క్రింది తీర్మానాలు చేశారు

(1) కేంద్ర యూనియన్‌తో బందరు సంఘం సంబంధాలకు యీ సంవత్సరాంతంవరకూ కొనసాగించడం, ఈ లోగా ఆ సంఘానికి బందరు సంఘంవారు పంపించిన ప్రశ్నావళికి విజయవాడ సంఘంవారి చ్చే సమాధానాల కొరకు వేచివుండడంలు

విజయవాడలో జరుగనున్న క్రేడ్ యూనియన్ కాంగ్రెసు సంఘం బందరు సంఘం తరఫున అయిదుగురు ప్రతినిధులను పంపించాలనే తీర్మానాన్ని శ్రీ కోళ్ళాయిట్ల సత్యనారాయణరావుగారు ప్రతిపాదించగా శ్రీ బ్రహ్మానందరావుగారు బందరు మోటారు వర్కర్లయూనియన్ ఏ రాజకీయపార్టీకి సంబంధించినది కాదని వాదించిగా ఆ తీర్మానం వీగిపోయింది

బందరు-విజయవాడ లైనులో నడుస్తున్న ఎన్. డి కె 1646 వ నంబరు బస్సు కండక్టర్ శ్రీ పొట్లూరి వెంకటాద్రిగారు క్రిందటి రెండుసంవత్సరాలుగా కండక్టరుగా వుంటూ ఒక్క టైమ్ మార్కు గాని, కేసుగాని రానివిధంగా తన విధులను నిర్వహించినందుకుగాను ఆయనను ప్రశంసిస్తూ ఈ యూనియన్ తాలూకు వర్కర్లు ఆయనకొక బంగారు పతకాన్ని బహూకరించారు. ఆ బస్సు యజమాని శ్రీ దండమూడి రాజగోపాలరావుగారు శ్రీ వెంకటాద్రిగారికి ఒక వెండికప్పును బహూకరించిరి. (స్వ వి)

పూతలపట్టు, ఐరాల ఫిర్కాల రైతుకూలీ మహాసభ

రంగాగ్రాం, నవంబరు 25 చిత్తూరుజిల్లా పూతలపట్టు, ఐరాల ఫిర్కాల రైతుకూలీ సమావేశం ఈ నెల 24 వ తేదీన పాటూరులో శ్రీ కమ్మనేని కృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగింది చిత్తూరుతాలూకాలో వర్షాభావంవల్ల రైతులకు కలుగుతున్న బాధలను ఆంధ్రరాష్ట్ర కృషికార్ లోక్‌పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పి. రాజగోపాలరావు నాయుడుగారు వివరించారు వయోజనులచేత ప్రభుత్వం కరువుపనులు చేయించాలని ఆయన సూచించారు. సుమారు 2,000 మంది కూలీరైతులు సమావేశానికి హాజరయినారు శ్రీ శేషారెడ్డిగారి ఆంధ్యోపన్యాసంతో సమావేశం సమాప్తమయింది

పామర్రు తాలూకా

తూ-కృష్ణాకాంగ్రెసు కార్యవర్గ విజ్ఞప్తి

బందరు: నవంబరు 29: పామర్రు, కాజ, కపిలేశ్వరపురం తెనమ్యాఫిర్కాలను, గుడ్లవల్లేరు ఫిర్కాలలో కొన్ని గ్రామములను, కలిపి పామర్రు ఫిర్కాను వెంటనే యేర్పాటుచేయాలని తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గంవారు మొన్న 21 వ తేదీన పామర్రు ట్రావెలర్స్ బంగాళాలో కాశీనాథుని పూర్ణ మల్లికార్జునగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానం చేశారు.

తీర్మానంలో యిలా వున్నది ఈ తాలూకాను యేర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో 1929 లో పామర్రులో తాలూకా ఫీసును పెట్టేందుకు శాశ్వతమైన భవనమును ప్రభుత్వం వారు నిర్మించి ఉన్నారు కాని యింతవరకు యీతాలూకా మాత్రం యేర్పాటు చేయలేదు కాజఫిర్కాను దివితాలూకాలో కలుపుటవల్ల, ప్రజలు అనేక యిబ్బందులకు గురియౌతున్నారు ప్రజాక్షేమాన్ని దృష్టిలో ప్రభుత్వం వారు కాలుచే పామర్రు తాలూకాను యేర్పాటుచేయవలెనని కార్యవర్గంవారు కోరుతున్నారు ఈవిషయమై తగు కృషి చేయుటకు గూడా కార్యవర్గంవారు నిశ్చయించారు.

దక్షిణాఫ్రికా సత్యాగ్రహంపట్ల యూరపియన్లసానుభూతి

ఉద్యమం అణచడానికి ప్రభుత్వ కఠిన చర్యలు

జోహాన్స్‌బర్గు, నవంబరు 30. దక్షిణ ఆఫ్రికా సత్యాగ్రహోద్యమంపట్ల చాలామంది ఐరోపీయులు సానుభూతి కనబరచడంవల్ల ఈ వుద్యమము ఐరోపీయులకు ప్రతికూలమైనదనిప్రభుత్వం చేస్తున్న వాదం పరిపోయినది కాదని ఋజువవుతున్నది జాతివివక్షతనగ్రూపు కాసవాలకు, ఆశ్యాయానికి సమ్మతి తెలపడమే ఈ వుద్యమపరమార్థమని ఆఫ్రికన్, భారత కాంగ్రెసులవారు స్పష్టం చేశారు ఇదివరలో ఐరోపీయులు ఉద్యమము యెడల సానుభూతి కలిగివున్నట్లు మాత్రమే వుండెను ఇప్పుడు కొంతమంది ఐరోపీయులు బహిరంగంగా ఉద్యమమును సమర్థిస్తున్నారు. ఈ వుద్యమంలో ఐరోపీయ పార్లమెంటరేరియన్ పార్టీ వెలువడ్డ తరువాత ఉద్యమాన్ని అణచివేయడానికి కఠినచర్యలు పుచ్చుకొంటామని ప్రభుత్వం వారు ప్రకటించారు కెన్యాలో మేమౌ దౌర్జన్యవిప్లవ వాదులను అణచివేయడానికి బ్రిటిష్ అధికారులకు యిచ్చిన అధికారాలవంటి విస్తృతాధికారాలను తమకుగూడా యివ్వాలని ప్రభుత్వంవారు వచ్చే పార్లమెంటు సభను కోరదలుస్తున్నారు ఈ విషయాన్ని న్యాయశాఖమంత్రి డాక్టర్ స్వార్ట్ జాతీయవాదుల సభలో ప్రకటించి వుండెను.

నిజాం రెండవ కుమారునికి పునర్వివాహం

హైదరాబాదు, నవంబరు 30: మొన మొన్నటికి తొలిభార్య నిలోఫర్ రాకుమారికి విటాకులిచ్చిన నిజాం రెండవ కుమారుడు నవాబ్ మీరాజం జాబహద్దరుగారు రేపు డిసెంబరు మొదటివారంలో తిరిగి వివాహం చేసుకోబోతున్నారు వధువు ఇక్కడనే ఒక ఘనవంతుని కూతురు

మీ ఆజ్ఞం బహద్దరు కొంతకాలం నుంచి డిసెంబరు 4 వ తేదీ నాడు ఇక్కడికి రానున్నారు పెండ్లి 7 తేదీ నాడు జరుగుతుంది అదే సాయంత్రం నిజాముగారు వధూవరులకు విందుచేస్తారు

జైలు లైబ్రరీకి ఖైదీ విరాళం

హైదరాబాదు, నవంబరు 30 వరంగల్లు సెంట్రల్ జైలులో ఖైదీగా ఉంటున్న మీర్ యూసుఫ్ అలీ ఆయన జైలులో లైబ్రరీకి పుస్తకాలు కొనడానికై వెయ్యి రూపాయల విరాళ మిచ్చాడు. (స్వ వి)

శిశుహత్యానేరానికి మరణ దండన

అనంతపురం నవంబరు 30: కదిరి బాస్తవ్యుడగు నీలుగంటి కదిరప్ప తన ఉంపుడు కత్తె కాగన్నుకు పూర్వపు భర్తవల్ల కలిగియుండిన ఒకటిన్నర సంవత్సరముల శిశువును గొంతుపిసికి భావిలో పడవేసి హతమార్చెనని ఆరోపించబడిన నేరమును అనంతపురము అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ డి ఆర్. వెంకటేశయ్యగారు నిన్న 27 వ తేదీ తీర్పుచెప్పుతూ ఆతనికి మరణశిక్ష విధించారు.

ఆశిశువు నెవరికైనా ఇచ్చివేయమని తన ఉంపుడు కత్తె కన్నమాట్లు చెప్పినను ఆమె వినకనందున 6-7-52వ తేదీ ఆశిశువును కూటా గూళ్ళలో తండ్రి వద్ద విడిచి వత్తునని మిషతో తీసుకొని పల్లి మూడు మైళ్ళ దూరమున నున్న ఒక బావిలో పారవేసెనని ప్రాసిక్యూషన్ వారు ఆరోపించారు. (స్వ వి)

బి. ఐ. యస్. యస్. కంపెనీ లిమిటెడ్

స్టీమర్స్/నాగపట్టణం/మద్రాసు

యస్. యస్. "రజూలా"

యస్. యస్ "రజూలా" నౌక పింగపూరు, స్వైటోహాం రేవు, పెనాంగ్‌ల నుండి ప్రయాణీకులతో నాగపట్టణంకు 1952 డిశెంబరు 4, ఉ. 6-30 గంలకును మద్రాసుకు 1952 డిశెంబరు 5 ఉ 7 గం.లకును చేరునని తెలపబడుచున్నది.

వచ్చిన వెంటనే ప్రయాణీకులను దింపుట ప్రారంభమగును. మద్రాసు ప్రయాణీకులు వాతావరణ స్థితికి అనుకూలముగ మసగుచో, దక్షిణపు కేలో దింపబడెదరు

నరసరావుపేట సబ్ కోర్టులో

I P. No. 1/1952

పిటీషనరు పెద్దా సత్యనారాయణుడు, వా॥ ఒంగోలుతాలూకా కలెక్టర్. రెస్పాండెంటు: రాచమలు రామమూర్తి తండ్రి పేడ వెంకటప్పయ్య, పొగర్ చిలకలూరిపేట, నరసరావుపేట తాలూకా

ఈ నెంబరులో రెస్పాండెంటుపై యిన్‌సాల్వెంటుగా డిక్లేరుచేయిండవలసినదని పిటీషనరుతరఫున క్రెడిటరు పిటీషనును దాఖలు చేయగా ఆంధ్రపత్రికలో ప్రచురించు నిమిత్తము 5-12-1952 తేదీకి వాయిదా వేసినారు. గావ రెస్పాండెంటుకు పదరువాయిదారోజున పదరు పిటీషన పైన తనవుగల ఆక్షేపణలు పదరు కోరువారితో మనవి చేసుకోవలెను లేనిచో పదరు పిటీషనును రెస్పాండెంటు పరోక్షమందు తీర్మానించడ మవు పని యింతమాత్రముగా తెల్పడమయినది

బరాల్లాపల్లి వెంకటేశ్వరరావుగారు, పిటీషనరు అడ్వొకేటు.

తిరువల్లిక్కేణి శ్రీ పార్థసారథి స్వామి దేవస్థానము

ఎలెక్షన్ నోటీసు

1 తిరువల్లిక్కేణి శ్రీ పార్థసారథి స్వామి దేవస్థానములో (ఆర్య వైశ్య కోమటి) ధర్మకర్తా స్థానము ఒకటి ఖాళీగాయుండుటను పూర్తిచేయుటకు గాను 1953 వ ఎం॥ జనవరినెల 18-వ తేదీ ఆదివారము ఎన్నికలు (ఎలెక్షన్) జరుపబడును పై ఖాళీస్థానమున అపేక్షకులకు వుండవలసిన యోగ్యతాంశములను యిప్పటు అపేక్షించువారలు యెట్టు పొందియున్నారని నిరూపించుచు, పదరు అపేక్షించువారల పక్షమ్ము తిని అందుకై యేర్పరచియున్న ఫారములో వ్రాతిమూలముగ తెలుపుచు రిజిస్టరు పోస్టర్లలో యిద్దరి చేవ్రాలతో నామినేషను కాగితములు క్రింద వివరింపబడిన ఆఫీసరు ముందు 1953 వ సం॥ డిసెంబరునెల 18 వ తేదీ గురువారమునాడు ఉదయం 8 గంటలు మొదలు 10 గంటలలోను, పొయంత్రం 6 గంటలు మొదలు 8 గంటలులోను దాఖలు చేయబడవలయును.

C. రంగస్వామి అయ్యంగారు,
అడ్వొకేటు రిటర్నింగు ఆఫీసరు,
18, శింగరాచారి వీధి,
2-12-1953 తిరువల్లిక్కేణి.

మద్రాసు సిటీ ఇంప్రువ్‌మెంటు ఆక్టు 1950 యొక్క 159-వ సెక్షనుక్రింద ప్రకటన.

కార్నీశ్వరర్ గోపురప్రదేశ: అభివృద్ధి స్కీము

ప్రజలకు తెలియజేయ గలందులకు ఇందుమూలముగ ప్రకటించువదేమనగ, మద్రాసు సిటీ ఇంప్రువ్‌మెంటు ట్రస్టీల బోర్డువారు, దిగువ వివరించిన ప్రదేశ విషయమున వారిచే తీయాలు చేయబడి సిటీ ఇంప్రువ్‌మెంటు ట్రస్టు ఆక్టుయొక్క 47-వ సెక్షను ప్రకటింపబడిన కార్నీశ్వరర్ గోపుర ప్రదేశపు అభివృద్ధి స్కీమును విరమించుటకు తీర్మానించినారు

మొ

ఉత్తరమున ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీస్ ఆఫీసు, కృష్ణంపేట శ్మశానము, బకింహాం కాలువ, పడమర బార్బర్సు లిడ్డి నంతెన వెంబడిని, తలయారి వీధి ప్రక్కన కొన్ని అస్తులు; దక్షిణమున కార్నీశ్వరర్ గోపురము వీధి, తూర్పున దక్షిణ బీచ్ రోడ్డు హద్దులు కలిగిన ప్రదేశము

మద్రాసు సిటీ అభివృద్ధికి బోర్డు ఆఫ్ ట్రస్టీలకు గాను, వారి తరఫున ప్రకటింపబడినది.

మద్రాసు 26-11-52. } ఎ రాఘవరెడ్డి, సెక్రటరీ

మద్రాస్ రేస్ క్లబ్ లిమిటెడ్

ప్రకటన

1953 నవంబరు 30 ఆదివారంనాడు జరుగవలసిన గుఱ్ఱపు పందెములు 19 వ డిసెంబరు 8 బుధవారం నాటికి జరుపబడును

గిండీ. 1-12-53 } డి కె వి రాఘవవర్మ, సెక్రటరీ, మద్రాస్ రేస్ క్లబ్ లిమిటెడ్.

ఆంధ్ర రాష్ట్రాన్ని తక్షణం నిర్మించాలి

కర్నూలు విద్యార్థుల విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 24 క్రితం మంగళవారం పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్వర్యాన ఆంధ్రరాష్ట్ర దీక్షా దినోత్సవం జరిగింది. సాయంత్రం జరిగిన బహిరంగసభకు శ్రీ ఎ. సి. తిప్పారెడ్డిగారు అధ్యక్షత వహించారు. స్థానిక కళాశాలాధ్యాపకులు శ్రీ డి. వి. సుబ్బశాస్త్రిగారు ఆంధ్రోద్యమాన్ని వివరించారు. జనాబ్ ఖలీలుల్లాఖాన్‌గారు దుపన్యసిస్తూ ఆంధ్ర రాష్ట్రం యేర్పడితే కమ్యూనిస్టులపరం అయిపోతుందన్న వంటిపాపు అర్థం లేనిదనీ, రాయలసీమ ప్రజలు రాష్ట్ర స్థాపనకు వ్యతిరేకులుకారనీ అన్నారు తరువాత రామలింగారెడ్డి, నాను మంతరావు, ఎ. రామచంద్రారెడ్డిగార్లు పత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మాట్లాడారు. పభాధ్యక్షులు తిప్పారెడ్డిగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర స్థాపనద్వారా నిరుద్యోగసమస్య పరిష్కారభూతుందనీ, ఆంధ్రదేశం వ్యాపారాయకంగా చాలా అభివృద్ధి చెందుతుందని, అన్నారు. తరువాత సభవారు విశాఖపరిషత్తు ప్రాంతాలతో పత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణం జరగాలనీ, ఆంధ్రశాయకు లాక విద్య కార్యక్రమాన్ని రూపొందించాలనీ డిటెన్షన్ విధానం వుపసంహరించాలనీ, తీర్మానించారు. రాష్ట్రసాధనకు ప్రాయోపవేశం సాగిస్తున్న పొట్టి శ్రీరాములు గారినిఅభినందించారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్రీ యువజన ఫెడరేషన్

విజయవాడ, నవంబరు 29: వివాదరహిత ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రీ నిర్మాణం తక్షణం జరగాలనీ, అన్ని పార్టీలు సమావేశమై అన్ని సమస్యలను పరిశీలించాలనీ, ఆ కార్యక్రమ సాధనకు రాష్ట్రంలోని యువజనలందరూ బలమైన ఉద్యమాన్ని ప్రారంభించాలనీ, వయోజనులందరినుండీ రాష్ట్రీ వాదభావాన్నింగా సంతకాలు పేకరించాలనీ, ఆంధ్రరాష్ట్రీ యువజన ఫెడరేషన్ కార్యవర్గం ఈనెల 20, 21 తేదీలలో విజయవాడలో జరిగిన సమావేశాలలో కొన్ని తీర్మానాలు చేసింది.

GOVERNMENT OF MADRAS
మద్రాసు సిగార్స్
సత్యమేవ జయతే

జి.సి.ఎఫ్.
స్వదేశీ సామానులు
(పేలుమందు, పెట్రోలు మినహాయించి)
పెంగాణి పాత్రలు
(శ్రేష్ఠమైన టిన్‌పెట్టెలు, ప్లేట్లు, గిన్నెలు)
గవర్నమెంటు సిరామిక్ ఫ్యాక్టరీ, గూడూరు.
డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు మద్రాసు, వారి ఒకడివిజను.
GCF-1.

మదనకామేశ్వరలేహ్యం
ఇది పేహములు, నిద్రాక, నిస్సత్తువ, రక్త క్షయము, అతిమూత్రము, మొదలగు రోగాలని ఖండించి, మంచి ఫలమును వీర్య సంబుత్పత్తిమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు రూపాయి. 20 తులముల డబ్బి రు. 2. పోస్టేజి ప్రత్యేకము
పి. సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం. పెరిదేవి.
(నెల్లూరుజిల్లా)

జండు
ఓవోయుటోలిన్
(ZANDU OVOYUTOLIN)
స్త్రీల గర్భాశయ రోగములకు ప్రశస్తమగు మందు ఇది ముట్టకుట్టకొట్టి, ఋతుస్రావము సరిగా లేకుండుట, అధికముగా వగుట, శ్వేతప్రదరము, గర్భ స్రావము, గర్భపాతము, గర్భాశయమునందు కొప్పిమున్నగువాటిని బాగుపరుచును.
ఇందు ఎలెక్ట్రిస్, అశోక, అబ్రోమా, అనుస్టా, సైబర్నియం, కాలిఫరి, లోద్ర, సులాంచ, గ్లిజరోజా, అనునవి కలవు
6 ఔన్సులు రు. 4—0—0.
మంగుల షాపులలో, జండు కంపెనీ ఏజంట్లవద్దన దొరకును.
బోల్ ఏజంట్సు:
దావోదర్ అండ్ కో.
118, సైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు - 3.
బ్రాంచ్: 10/94, మెయిన్ బజార్, విజయవాడ.
"ZANDU"

గుంటూరు మున్సిపల్ ఎన్నికలు

ప్రజాపార్టీ గీటమికి కారణాలు

నడింపల్లి నరసింహారావుగారి వివరణ

గుంటూరు, నవంబరు 29. యువ కెడే డెమొక్రాట్ బ్రాంచులలో సభ్యుడయి శక్తులను బలపరచ వలసిన కమ్యూనిస్టు పార్టీవారు గుంటూరు పురపాలకసంఘం ఎన్నికలలో పాల్గొనబడి దారులను అభ్యుదయ నిరోధకశక్తులను బలపరచడంవల్ల నే ఆ ఎన్నికలలో ప్రజా సోషలిస్టుపార్టికి ఆశించినన్ని స్థానాలు లభించలేదని మద్రాసు రాసనసభ్యులు, ఆంధ్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు అయిన శ్రీ నడింపల్లి నరసింహారావుగారు పత్రికా విలేకరులతో ప్రకటించారు.

ఒకవేపు కమ్యూనిస్టులతోను మరొకవేపు తదితర అభ్యుదయ నిరోధక శక్తులతోను ఆ ఎన్నికలలో పోరాడవలసి వచ్చిందనీ, ప్రజాపార్టీ అభ్యర్థులమీద పోటీగా కమ్యూనిస్టు పార్టీ స్థానిక మునిసిపల్ ఎన్నికలలో తన అభ్యర్థులను నిలపెట్టడమే గాక, పెట్టుబడిదారులమీద పోటీ చేయకపోగా వారికి అన్నివిధాలా సహాయపడిందనీ శ్రీ నరసింహారావుగారు ఆ సందర్భంలో వివరించారు. తిత్తులితంగా కమ్యూనిస్టు, ప్రజాపార్టీలు పూర్తిగా దెబ్బ తినడం, పెట్టుబడిదారులది పైచేయ్యి కావడం జరిగిందన్నారు. మద్రాసు రాసనసభ్యులలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన అనేకమంది నాయకులు ఈ ఎన్నికల సందర్భంలో గుంటూరుకు వచ్చి బహిరంగసభలలో ఆంధ్రకేసరితో సహా, ప్రజాపార్టీ నాయకులను ఆడిపోసుకున్నారని కూడా శ్రీ నరసింహారావుగారు అన్నారు.

కమ్యూనిస్టుల పరనన ఇకముందు కూడా ప్రజాపార్టీ యు. డి. యఫ్. లో ఉండడం మంచిదా అనే విషయం గురించి జాగ్రత్తగా ఆలోచించవలసిన సమయ మాసన్నమైందనీ, ఈ విధంగా ప్రజాపార్టీనీ, దాని నాయకులనూ విమర్శించవద్దని ఇప్పుడైనా ఆంధ్రకేసరి కమ్యూనిస్టులను హెచ్చరించాలని కూడా శ్రీ నరసింహారావుగారు చెప్పారు. ఆంధ్రకేసరి యొక్క నైతికబలం లేనిపక్షంలో జిల్లాలో తమ కెంత పలుకుబడి వున్నదీ కమ్యూనిస్టులకు అప్పుడే స్పష్టంకాగలదని కూడా శ్రీ నరసింహారావు గారు వివరించారు. (స్వ. వి.)

గుడివాడ మునిసిపల్ చైర్మన్ ఎన్నిక

చెల్లదని దావా

గుడివాడ, నవంబరు 27: గుడివాడ పురపాలక సంఘాధ్యక్షుడుగా ఇటీవల ఎన్నికయిన శ్రీ కోగంటి వెంకటరత్నంగారి ఎన్నిక చెల్లనేరదని ఆక్షేపిస్తూ శ్రీ మూరపనేని శ్రీరాములు తరపున స్థానిక న్యాయవాది శ్రీ తాడి రామమోహనరావుగారు ఎన్నికల కమిషనరు స్థానిక సబ్‌జడ్జిఅయిన శ్రీ అడవి కోలాను సుబ్బారావుగారికి ఈ నెల 19 వ తేదీన ఒక పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పురపాలక సంఘం సభ్యుల సంఖ్య 24 ఎన్నికయిన 24 మంది కౌన్సిలర్లలో ఒకరైన శ్రీ యల్లపరాజు సుదర్శనరావుగారు 31-10-52 న మరణించారు. వైర్మన్ పదవికి 1-11-52 న ఎన్నిక జరిగింది. 24 మంది కౌన్సిలర్లలో ఒకరు లేకుండానే ఎన్నిక జరిగినందువల్ల, న్యూఎక్సిలిఅసిలియేటెడ్ వైర్మన్‌గా రైనా రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు తమ స్వంతహోదాలో ఎన్నికకుగాను కౌన్సిలర్ల మీటింగు ఏర్పాటు చేసినందువల్లనూ, ఏవో అక్రమాలూ జరిగి స్తానని కొంతమంది కౌన్సిలర్లను శ్రీ వెంకటరత్నంగారు మభ్యపెట్టినందువల్ల స్థానిక మున్సబుకోర్టులో తాను ఈ విషయంలో దాఖలు చేసిన పిటిషనుయొక్క పర్యవసానం తేలే వరకు వైర్మన్ ఎన్నికనుఆపవలసిందిగా తాను చేసిన అభ్యర్థనను త్రోసిరాజని కలెక్టరుగారు ఎన్నిక జరిపినందువల్ల ఈ ఎన్నిక చెల్లనేరదని శ్రీ శ్రీరాములు గారు తన పిటిషనులో వివరించి, ఈ ఎన్నికను రద్దు చేయించి, కుళ్ళీ ఎన్నిక జరిగే యేర్పాటు చేయాలని అభ్యర్థించారు. (స్వ. వి)

బందరు ప్రజాసోషలిష్టుపార్టీ సమావేశం

బందరు, నవంబరు 25: ఈనెల 28వ తేదీన స్థానిక ప్రజాసోషలిస్టుపార్టీవారు శ్రీ ఎస్. సూర్యనారాయణరావుగారి అధ్యక్షతన సమావేశమై పాకిస్థాన్ ప్రభుత్వం తూర్పుబెంగాలు మైనారిటీల పట్ల అనుసరిస్తున్నదిమన నీతిని అరికట్టడానికి గాను భారత ప్రభుత్వం పాకిస్థాన్‌మీద ఆర్థిక ఆంక్షలు విధించాలని ఒక తీర్మానం చేశారు. తూర్పు బెంగాల్ దినోత్సవాల పట్ల ప్రధాని నెహ్రూఆవలంబించి వైఖరినితీవ్రంగా నిరసిస్తు మరికొన్ని తీర్మానాలు చేశారు. (స్వ. వి)

సవరణ

మొన్న 28వ తేదీ నాటి ఆంధ్రపత్రికలో పెద్దాపురం పురపాలక సంఘ ఉపాధ్యాయులు వంశోద్ధరు సత్యనారాయణగారిది గా ప్రకటింపబడిన ఫోటోబ్లాకు అధ్యక్షులు వల్లా వెంకటరావు చౌదరిగారిదిగా గ్రహింపగోరుచున్నాము.

కేంద్రం చేసిన కేటాయింపు

నిష్ప్రయోజనమని శ్రీ సోమప్పగారి ప్రకటన

బళ్ళారి, నవంబరు 28 మిల్లులు క్రింద పేరు తీయగూడనివి ధోవతులలో నూటికి 60 వంతులు నూలుతోనే ఇకముందు తయారుచేయాలంటూ కేంద్రప్రభుత్వం ఇటీవల చేసిన ప్రకటనవల్ల దేశంలోని చెంగుచోట్లనుండి చేనేత పారిశ్రామికులకు వెన్నుదన్ని ప్రయోజనాలేమీ కలుగకపోగా వస్త్ర పరిశ్రమ మద్రాసురాష్ట్రానికే పత్యేక సంఘం అధ్యక్షులు శ్రీ ఎమ్ సోమప్పగారు ప్రకటిస్తున్నారు.

క్రింద పేర్కొనబడిన మిల్లులు ప్రభుత్వపు లైసెన్సులు పనుసరించి విధిగా అధికోత్పత్తి చేయవలసి రావడంవల్ల సగటున నెలకు 50,000 చేళ్ళ చీరలు, ధోవతులు తయారుయాయనీ, ఆ చేళ్ళను ఆధారంచేసుకొని భారత ప్రభుత్వం ఇప్పుడు చేసే పరిశ్రమకు ఈ కోటాయింపును మంజూరు చేయడం కొండనుత్రివ్వి ఎలుకనుబట్టి తీసుకు రావడంలాగా వున్నదని కూడా శ్రీ సోమప్పగారు తమ ప్రకటనలో పల్లడించారు. ఈ సందర్భంగా నెలకు చీరలు రంగులు వెయ్యరాదని ప్రభుత్వం నిషేధించినంత మాత్రాన, ప్రస్తుతం అద్దకంలో అనేకపద్ధతులు అవలంబించబడుతున్నందువల్ల చేనేత పారిశ్రామికులకు జరిగే దేమీ వుండదనికూడా శ్రీ సోమప్పగారి ప్రకటనలో అన్నారు.

చేనేత పరిశ్రమ దృష్టితో చూచినా కొనుగోలుదార్ల దృష్టితో చూచినా ఈ విషయంలో మద్రాసుప్రభుత్వం చేసిన తీర్మానం చాలా సమంజసంగా నున్నదనికూడా శ్రీ సోమప్పగారు ప్రకటించారు. వచ్చే వస్త్రాలలో కేంద్రప్రభుత్వం ఆశించినట్లు ప్రజల కొనుగోలుశక్తి పెరగబోదనీ, పైగా తక్కువగలదనీ, అందువల్ల కేంద్రప్రభుత్వం ఇప్పుడు చేసిన నిర్ణయం చేనేత పారిశ్రామికులకు ఎంతమాత్రం ప్రయోజనకారి కాదనీ శ్రీ సోమప్పగారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంతకన్నా ప్రయోజనకారియగు ఉత్తరువులద్వారా చేనేత పారిశ్రామికులకు కేంద్రం సహాయపడాలని కూడా శ్రీ సోమప్పగారు తమ ప్రకటనలో అభిప్రాయపడుతున్నారు.

శ్రీ నారాయణప్పగారి ప్రకటన

ఉరవకొండ, నవంబరు 26: చేనేత పారిశ్రామికుల కడగండ్లను కేంద్రప్రభుత్వంవారు ఇటీవల తీసుకొన్న తాత్కాలికచర్య ఏ విధంగానూ తీర్చదని అనంతపురంజిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నంబా నారాయణప్ప ఎం. ఎల్. ఏ. గారొక ప్రకటన చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం నిర్ణయించిన 40 వంతుల ధోవతులకు సరిపడే నూలు లభ్యమయ్యే సౌకర్యం ఆ ఉత్తరువులో ఎక్కడా కనిపించడం లేదనీ, ఈ తాత్కాలిక చర్యలకు భారతప్రభుత్వం స్వస్తిచెప్పి కుటీర పరిశ్రమలలో కెల్ల ముఖ్యమైన దయిన చేనేతపరిశ్రమకు శాశ్వతంగా సహాయపడాలనీ శ్రీ నారాయణప్పగారా ప్రకటనలో అభ్యర్థిస్తున్నారు.

ప్రొద్దుటూరు తాలూకా చేనేత పారిశ్రామిక సంఘం

ప్రొద్దుటూరు, నవంబరు 25. ప్రొద్దుటూరు తాలూకా చేనేత పారిశ్రామిక సంఘం తాలూకు కార్యకర్తల సమావేశం శ్రీబడిగించల వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన 20 వ తేదీ రాత్రి వసంతపేటలో జరిగింది. తాలూకాలోని వివిధ ప్రాంతాలనుంచి 35 మంది ప్రతినిధులు సమావేశానికిహాజరైనారు. చేనేత పారిశ్రామిక సంఘంయొక్క ఆవశ్యకతనుగురించి జిల్లా చేనేతి పారిశ్రామిక సంఘం కార్యదర్శి శ్రీ గజ్జల మల్లారెడ్డిగారు ఉపన్యసించిన తరువాత చేనేత పరిశ్రమకు రంగు చీరలు అంచుధోవతులు ప్రత్యేకించాలని, 1947 వ సంవత్సరంనాటి ధరలకు నూలు ధరలను తగ్గించాలని, రాష్ట్రప్రభుత్వం ఒక కోటి రూపాయలు బిలువ చేసే చేనేత వస్త్రాలనుకొని, మున్ముందు చేనేత వస్త్రాలకు తగిన మార్కెటింగ్ సౌకర్యాలు కలిపించాలనీ ఏకగ్రీవంగా తీర్మానించారు. కొత్త సంవత్సరానికి శ్రీ బడిగించల వెంకటసుబ్బయ్యగారిని అధ్యక్షులుగానూ, వట్టి ముసెయ్యగారిని ఉపాధ్యక్షులుగానూ, కంభం చెంగ్రాయుడు, బి. అశ్వద్ధగార్లను కార్యదర్శులుగానూ ఏకగ్రీవంగా యెన్నుకున్నారు. మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. (స్వ. వి.)

సంగంజాగర్లమూడిలో ఆరోగ్య కేంద్రం

గుంటూరు, నవంబరు, 29: సంగంజాగర్లమూడిలో శ్రీ ఎ. బి. పెట్టి పైన్ మరీ హెల్తు సెంటరుకు, ప్రముఖ శిశుపోషణాలయం వారుకు ఈనెల 27 వ తేదీన జిల్లాకలెక్టర్ శ్రీ ఎ. కృష్ణస్వామిగారు శంకుస్థాపనోత్సవం చేశారు. శ్రీ కొత్తి అప్పయ్య దొరిగారు ఈ వార్డుకు 15,000 రూపాయల భూరివిరాల మిచ్చారు భారత సేవాసమాజం తెరపున ఆ వార్డు నిర్మించబడుతున్నవి. ఈ సందర్భాన జరిగిన సభకు శ్రీ చింతమనేని భావయ్య దొరిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శ్రీమన్నారాయణదొరి, జి. నారాయణరావుగారలు సభలో ప్రసంగించారు. శ్రీ కొత్తి సీతారామయ్యగారి కృతజ్ఞతాభివందనాలతో సమావేశం సమాప్తమయింది. (స్వ. వి.)

రైతులందరికీ ఒకేవిధంగా వర్తించే 'లెవీ పద్ధతి' సరిదిద్దుచేయాలి

ప్రభుత్వ కొత్త నేతరణ విధానంపట్ల రాష్ట్రంలోని ప్రజాసంస్థల అసంతృప్తి

భీమవరం, నవంబరు 24 భీమవరం తాలూకాలోని గ్రామాలన్నింటిలోను రైతులందరివద్ద ఒకేపద్ధతిలో లెవీధాన్యం వసూలుచేసినందువల్ల రైతులకు పెద్దనష్టం వాటిల్లుతలదని తాలూకా రైతుకాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. వి. ఎన్ మూర్తిగారు ఈ వేళ ఇక్కడ జరిగిన రైతు కాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పేర్కొన్నారు యీలా అన్నారు ఆ సందర్భంలో ఆయన ఇంకా యీలా అన్నారు

"పర్వాభావంవల్ల యీ తాలూకాలో మొదటిపంట భాగాపండలేదు. ఈ తాలూకాలో సుమారు 90 గ్రామాలున్నవి. కాలువల చివరిలో మాత్రమే భూములున్నవి. కొన్ని ప్రాంతాలలో ఒకదానికి వాలుగయిదు బస్తాలు ధాన్యం మాత్రమే రాలినవి

"1360, 1361 వ ఫసలీలలో కొందరు రైతులకు శిస్తు రెమిషన్ ఇవ్వడం జరిగింది పోతే ఈ యేడుగూడా వర్షాలు సరిగా పడనందున పరిస్థితు లేమీ మారలేదు. కనుక రైతులందరికీ ఒకేవిధంగా వర్తించే ధాన్యం లెవీపద్ధతిని రద్దుచెయ్యాలి."

పైవిధంగా అభ్యర్థిస్తూ ఒక విజ్ఞాపన పత్రాన్ని మద్రాసు ముఖ్యమంత్రికి పంపించారు. పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుకు ఈ విషయం స్వయంగా తెలియజేయబడింది. (స్వ. వి.)

భీమవరంన్యాయవాదుల విమర్శ

భీమవరం, నవంబరు 29: స్థానిక న్యాయవాది సంఘం 27 వ తేదీ శ్రీ జి. కెంకయ్యగారి అధ్యక్షతన సమావేశమై మద్రాసు ప్రభుత్విరా లెవీ పద్ధతిని పుపసంహరించ కోనాలని అలాసాధ్యంకాని పక్షంలో పామర్రు పాలకోల్లు రోడ్డు దక్షిణంగా వున్న భూములను కొల్లేటి సరస్సుకు ఆనుకుని వున్న గ్రామాలభూములను మినహాయించాలని యితరభూముల విషయంలో ఎకరానికి మూడు బస్తాల చొప్పున వసూలు చేయాలని తీర్మానించింది.

కైకలూరు రైతుల తరపున విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 27: ఆంధ్ర ప్రజా కాంగ్రెస్ సంఘ సభ్యులు (కైకలూరు) శ్రీ పొన్నాడ శ్రీరామచంద్రుడుగారు యీలా తెలియచేయుచున్నారు.

"మీసులు జిల్లాలలో ధాన్యాన్ని సేకరించడానికి మద్రాసు ప్రభుత్వము లెవీ పద్ధతిని అమలుపరచడం భావ్యంగా నున్నది. అయితే ఈ లెవీ అన్ని ప్రాంతాలకు ఒకే విధంగా నిర్ణయించడం సరిగాలేదు. కృష్ణా జిల్లాలో 2,4,5 గ్రూపులక్రింద రైతులువస్తారు. 25 యకరాలకు లోపువారు యకరానికి 4 బస్తాలు. 25 టు 40 యకరములవరకు యకరానికి 6 బస్తాలు, 40 యకరములు పైబడినవారు యకరానికి 8 బస్తాలు లెవీగా యివ్వాలని ప్రభుత్వం ప్రకటించింది.

కాని కృష్ణా జిల్లాలోని మిగులు తాలూకాలన్నింటిలో ఒకే మాదిరి పంట పండదు. అందులో కైకలూరు తాలూకా డెల్టా చివర మండలువల్ల సైతేనేమి, మురుగు బాధవల్ల సైతేనేమి, సారవంతమైన ప్రదేశముకాక పోవుటవల్ల సైతేనేమి చాలా గ్రామాలలో పంట చాల తక్కువ. ఈ లెవీ పద్ధతి యీ తాలూకాకు యథాతథంగా అమలు పర్చుటకు వీలులేదు. 5 యకరముల మొదలు 25 యకరములవరకు రెండు మణుగుల తూకముగల బస్తా ఒకటి (యకరమునకు), 25 యకరములపైన యెంత వున్నప్పటికి యకరము ఒకటికి పైతూకముగల 2 బస్తాలచొ॥ వసూలుచేస్తే రైతులకు మేలు చేకూరునని నేను విశ్వసించుచున్నాను.

కైకలూరు తాలూకా విషయంలో స్థానిక రెవిన్యూ అధికారులు తాలూకా ఆహార పరిస్థితిని కూలంకషంగా తిరిగి పరిశీలించి నొక సవ్యమైన లెవీ విధానాన్ని సూచించాలని విజ్ఞప్తి చేయుచున్నాను. (స్వ. వి.)

కృష్ణాజిల్లాలో 8 ఎకరాల రైతులను మినహాయించాలి

జిల్లా రైతుసంఘం విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 27: కృష్ణా జిల్లాలోని, కైకలూరు, బందరు, దివి తాలూకాలలో 8 ఎకరాలుగల రైతులను లెవీ పద్ధతినుండి మినహాయించాలని జిల్లా రైతుసంఘ కార్యవర్గం వారు, 22, 28 తేదీలలో వాసిరెడ్డి రామారావుగారి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానం చేశారు

ఈ సంవత్సరం రాష్ట్రం మొత్తంమీద వర్షాభావంవల్ల మెట్ట ప్రాంతాలలో పంటలు పోయాయని, పల్లపు ప్రాంతాలలో ధరలు విపరీతంగా పెరుగుతవని మెట్ట ప్రాంతాలలోని ప్రజలకే గాక, డెల్టా ప్రాంతాలలోకూడా వ్యవసాయ కూలీలకు, పేట మధ్యతరగతి ప్రజలకు చాలాకడుపోల ద్వారా ప్రభుత్వం ధాన్యాన్ని సరఫరా చేయవలసిందనీ, ప్రభుత్వం సేకరించ దలచిన 2½ లక్షల టన్నుల బియ్యం సరిపోవు. ధాన్యం, నిల్వ వ్యాపారస్థుల చేతుల్లోకి పోకుండా చేస్తూ, 40 ఎకరాల భూస్వాములవద్ద అదనపు ధాన్యాన్ని యావత్తు సేకరించాలి" అని తీర్మానంలో పేర్కొన్నారు.

వర్షాభావంవల్ల మెట్టప్రాంతాలలో పరిస్థితులు దుర్భరంగాఉన్నవని, పేద జనం కూలీలేక అల్లాడుతున్నారని, చెరువుల మరమ్మత్తులు వర్షాపనులు కల్పించాలని, గ్రామ గ్రామాన చౌకడిపోలు పెట్టించి, రైతులకు తక్కావీ ఋణాలిప్పించాలని, కొల్లేరు ప్రాంతంలో పత్యేకాకుండా 40 వేల ఎకరాల భూమిని చూస్వాములు ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారని, ఆ భూములను అక్కడ ఉన్న బీదరైతాంగానికి యిప్పించాలని పంచదారచెరకు ధర మణుకు 1-12-0 నిర్ణయించాలని మరికొన్ని తీర్మానాలు చేశారు.

బుడమేరు డైవర్షన్ స్కీము-యిప్పటి ప్లాను ప్రకారం 5 వేల క్యూసెకుల నీరు మాత్రమే కృష్ణలోకి పంపునట్లు తెలుస్తున్నదని కనీసం 8 వేల క్యూసెక్‌ల నీటినైనా కృష్ణలోకి పంపునట్లు స్కీములు తయారుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

స్థానిక పరిస్థితులనుబట్టి ధాన్యం వసూలుచేయాలి

తక్కువపంట పండే ప్రాంతాలను లెవీ పద్ధతినుండి మినహాయించే అధికారం జిల్లాకలెక్టరుకు యివ్వడంమంచిదని సూచిస్తూ, ఆంధ్రరాష్ట్ర రైతు సమ్మేళన అధ్యక్షులు గొట్రెపాటి వంకటసుబ్బయ్యగారు ప్రకటన చేస్తున్నారు.

"ఐదుఎకరాలకు పైబడిన భూవసతిగల డెల్టా రైతులవద్ద లెవీ ధాన్యం వసూలుపరచడం సరియైనదే. కాని డెల్టాలోగూడా కొన్ని తాలూకాలలో కొన్ని ప్రాంతాలు తక్కువ పంట యిచ్చేవి ఉన్నవి. ఇట్టిప్రాంతాలను లెవీనుండి తగ్గించి లెవీ వసూలు చేసే అధికారం జిల్లాకలెక్టర్ల కివ్వడం మంచిది.

రైతులు తమ కుటుంబ ఖర్చులకు, పాలిభాగస్థులు చాకలి, మంగలి, హరిజన వగైరాలకు తమ ఖర్చులన్నీ గింజలనుండే ఇవ్వవలసిఉండును. ఇవి పోగా ప్రభుత్వానికి యివ్వవలసిన ధాన్యం లేని వారలతాలున్నవి. కాన స్థానిక పరిస్థితులనుబట్టి, మినహాయించడానికి, జిల్లాకలెక్టరుకు అధికారం లేకపోతే రైతులు చాలా బాధపడవలసి వస్తుంది.

లెవీధాన్యం ప్రభుత్వం తీసుకొనే వరకూ రైతులు ధాన్యం అమ్ముకోకూడదను నిబంధనను విధిగా తొలగించాలి. కొత్తధాన్యం అమ్ముకొని, శిస్తులు, కుటుంబఖర్చు, వ్యవసాయ ఖర్చులు బాకీలు సర్దుబాటు చేసుకోవలసిన అవసరమెంతో ఉంది. ఇవన్నీ గింజలమ్ముకొంటేనే తీరేది.

ఈలెవీపద్ధతి అమలు జరిగే జిల్లాలో చెరువులు, బావులక్రింద సాగయ్యే పొలాలకు వర్తించేదీ లేనిదీ ప్రభుత్వ ప్రకటనలో స్పష్టపరచలేదు. ఈప్రాంతాలను లెవీనుండి మినహాయించాలి.

కొల్లేరు ప్రాంతానికి మినహాయించాలి

మద్రాసుప్రభుత్వం నిర్ణయించిన లెవీపద్ధతి ప్రశంసనీయముగానే ఉన్నది. కాని యీపద్ధతి కొల్లేరు ప్రాంతాల భూములకు మినహాయించవలెనని, చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద్ మూర్తిరాజుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

'భూమిశిస్తు సర్‌ఛార్జి బిల్లు సవరించాలి'

లక్ష్మణాపురం, నవంబరు 26: భూమిశిస్తు సర్‌ఛార్జిబిల్లుపై శ్రీ బాబు పరాంకుశంగారిలా వ్రాస్తున్నారు:

మద్రాసుప్రభుత్వం భూమిశిస్తుపై సర్‌ఛార్జిబిల్లు ప్రకటించింది. దీనికి ముందు రాష్ట్రమంతటా సర్వే సెటిల్‌మెంటు జరిగినదా? స్వాతంత్ర్యంవచ్చిన పదేండ్లయినను ఒకేరకమైన భూమిశిస్తువిధానం కాంగ్రెసుప్రభుత్వంఅమల్లోకి తేలేకపోయింది. ఎస్టేటులో రేటుకీ-గవర్నమెంటు భూములలోని రేటుకీ, యినాములకీ ఎంతో భేదం వుంది.

ఒక భూస్వామి తనకట్టే పన్నుకు పదిరెట్లు ఆదాయము రాబట్టుకో గలడే భ్రమతో మద్రాసు ప్రభుత్వం యీ సర్‌ఛార్జి విధింపుకు నిర్ణయించింది. ఖచ్చితమైన సర్వే సెటిల్‌మెంటు జరక్కముందు పుయిలాటి బిల్లులు ప్రకటించడం ప్రమాదకరం. ఎస్టేటు, యినాము, రైతులు యింకా చితికిపోతారు ప్రభుత్వానికి యీ 50 లకు పైబడి చెల్లించే పెద్ద భూస్వాములనుండే ఎక్కువ ఆదాయము సమకూర్చడమే యీ బిల్లు వుద్దేశ్యమని సెలెక్టు కమిటీ ప్రకటించింది

పదిశాతంట్ల భూమికలిగి రు 50 లు పైబడిచెల్లించే రైతు రూపాయికిరెండు అణాలు సర్‌ఛార్జి చెల్లించాలి అదే విస్తీర్ణంకల్గి రు 500 లు పైబడి చెల్లించే రైతు రూపాయికిరూపాయి అదనంగా చెల్లించాలి. ఇలాంటి భూస్వాములకీ, కూలీలు రైతులకి (పైయిద్దరికీ) సామ్యమెక్కడికి?

ప్రజాందోళనగమనించి ప్రభుత్వం రు 100 లు పైబడి చెల్లించేవారిపైనే సర్‌ఛార్జి విధించాలని సవరించింది. చిన్నరైతులను నిజంగా మినహాయించాలంటే, శిస్తుమొత్తాలతో నిమిత్తంలేకుండా, ప్రతిరైతు తనకున్న మొత్తం భూమిపై చెల్లించుచున్న మొత్తం శిస్తు మాత్రం లెక్కలోకి తీసుకోవాలి. భూమితో నిమిత్తంలేకుండా రు 150 లకు మించి శిస్తుచెల్లించేవారిపైనే సర్‌ఛార్జి విధించేటట్లు బిల్లు సవరించాలి. ఈ విధంగా సవరించకపోతే యినామ్ రైతులకు చాలా నష్టం.

బ్రిటిషుప్రభుత్వం 1926 లో రిపోర్టులో మెంటు తీలపెట్టినప్పుడు రాజాజీ వ్యతిరేకించి ఆందోళన సాగించారు. కాని యిప్పుడూ ఆ రాజాజీయే అదనపుపన్నులు విధించాలనడం వింతగా వుంది. కనుక ప్రభుత్వం ఇంటాపనే మేల్కొని చిన్న మధ్యతరగతి రైతుల సమాకారం పొందాలంటే యీ బిల్లును పైవిధంగా సవరించాలి లేదా వుపసంహరించాలి.

నగర రవాణా సలహా సంఘ సమావేశం

మదరాసు, నవంబరు 30: నగర రవాణా సలహాసంఘం ఈనెల 26 వ తేదీన ప్రభుత్వ హౌంశాఖ కార్యదర్శి అధ్యక్షతన జరిగింది.

ప్రస్తుత రవాణా మార్గాలన్నిటి రవాణా పరిస్థితులనుగురించి పరిశీలించడానికి క్రితం సమావేశంలోనియమింపబడిన ఎడ్-హాకు ఉపసంఘం తన నివేదికను సమర్పించింది ప్రస్తుత రవాణా మార్గాల అర్హత సవరింపుకేకాక, అధిక సౌకర్యాలను సమకూర్చే విషయానికి కూడా సంబంధించిన సబలముఖ్యమూడు నలు నివేదికలో సూచింపబడినవి కాబట్టి వాటన్నిటిని పరిశీలించి, ఉపసంఘ సిఫార్సులనుగురించి తమ అభిప్రాయాలను తెలియజేయడానికిగాను ఇతర సభ్యులందరికి తగిన వ్యవధినివ్వాలనే ఉద్దేశ్యంతో ఈవిషయ విచారణను తరువరి సమావేశానికి వాయిదా వేయడమైనది, ఈలోపల ఇతర సంఘ సభ్యులందరికీ, హాజరుకాని సభ్యులకూ ఉపసంఘ నివేదిక కాపీలను అందజేయవలసిందిగా కార్యదర్శిని కోరబడినది.

ఇదివరలో ఏర్పాటు చేయబడిన తావులకు-తోడు కొన్ని ఇతర ముఖ్య స్థలాలోకూడా 'ఇచట' 'క్యూ' లో నిలబడండి అను బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయింపబడినది.

ప్రభుత్వ రవాణాబస్సులాగే స్థలాలను, నగర సమీపప్రాంతాలను నుంచి వచ్చే 'మఫసల్' బస్సులాగే స్థలాలను పేర్కొనుగా ఏర్పాటుచేయాలనే సూచనను కొన్ని రవాణామార్గాల మళ్లింపు గురించి చేసిన సూచనలను, ఇప్పటి బస్సుస్టాపులను ఇంతకన్న వీలైన చోట్లకు మార్చాలనిచేసిన సూచనలను పరిశీలించవలసిందని ప్యాసెస్ కార్నర్ బస్సులు నిలబడుప్రాంతంలో మరొక 'షెల్టరు'ను సమకూర్చవలసిందిగా మద్రాసు కార్పొరేషనకు తెలియజేయవలసిందని అసిస్టెంటు ట్రాన్సుపోర్టు కమిషనరును ఆదేశించటమైనది.

కృష్ణ ఆనకట్ట ప్రమాదం: మద్రాసుప్రభుత్వబాధ్యత

రైతు సంఘ కార్యదర్శి వై. వి. కృష్ణా వుగారి విమర్శ

విజయవాడ, నవంబరు 18 మద్రాసు ప్రభుత్వం యీ మధ్యనే విచారణ కమిటీ రిపోర్టును ప్రకటించింది ఈ కమిటీవారు కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలించారు

ఈ ఆనకట్ట నదీగర్భంలోని యిసుక పైనుంచి నిర్మించబడింది 1893 లో ఆనకట్ట నట్టాన్ని 8 అడుగులు పెంచే టప్పటికి పెంటనే పెరిపడ్డది అందు కని మరు సంవత్సరం ఆగోడ పడగొట్టి 8 అడుగుల తెలుపులు బిగించారు అయకట్టు పెరిగేటప్పటికి 1923-25 మధ్య 6 అడుగుల తెలుపులు బిగించారు. 1926 లో శీతానగరం వైపు పెద్ద గుండం పడ్డది తిరువాత పంట త్సరం యూడిపచపట్టాకు నష్టం జరిగింది ఫలా 1947 లో 1950లో కూడా ప్రమాదాలు జరిగాయి కొన్నిఫిట్టుపు పంగిపోయాయి. ఇలా జరుగుతుంటే ప్రభుత్వం యేం చేసింది?

ఇహపోతే హైడ్రాలిక్ సిస్టమ్ సంగతి పైఫిలు త్రుప్పుపట్టి పోవడం చేత క్రొత్తి పైఫిలు వయ్యాలని 1930 లోనే సూచించారు. కాని యింకా అది నూరవలగేవుంది చీఫ్ యింజనీరుగారు నిర్లక్ష్యం చేశారని తెలుస్తోంది.

పి. డబ్ల్యు డి వర్కు ఫాపులో ఆధునిక పనిముట్లు లేవని కమిటీవారే ఒప్పుకున్నారు పైగా మెకానికల్ యింజనీరకు సివిల్ యింజనీర్లే నియమించబడుతున్నారు.

ఇహ నదీమట్టాల సంగతి చూద్దాం గత పదేళ్లనుంచీ పరిగా పరిశీలిస్తే ఆనకట్ట మట్టంనుంచి నదిగర్భమట్టం 40 అడుగులపై తగ్గిపోయింది ఇది ఎంత ప్రమాదానికి దారితీస్తుందో చేరే విధ కింపక్కర్కరలేదు.

లోపం జరిగిన నష్టం విషయం ఆంధ్రరాష్ట్ర రైతు సంఘంవారు సమర్పించిన మెమొరాండంలో వరదల వల్ల జరిగిన పూర్తినష్టం తెలియ జేయబడింది కమిటీవారు మాత్రం ఆనకట్ట పై సుమారు 4 అడుగులవరకు నీరు ప్రవహిస్తుండటంచేత పూర్తి నష్టం తేల్చలేక పోయామని వ్రాశారు

ఈ నష్టాలకు కింది ఉద్యోగుల బాధ్యత ఏమాత్రం లేదనికాదు కాని ఎక్కువ బాధ్యత ప్రభుత్వానిదే చీఫ్ యింజనీరుది. జరిగింది జరిగి పోయింది ఇకనైనా శాశ్వత రక్షణకు వెంటనే తగు యేర్పాట్లు చేయాలి.

కమిటీవారు సూచించినట్లు తాత్కాలిక రక్షణకు తగినచర్యలు తీసుకోవాలి జరిగిన నష్టం పూర్తి అంచనా వేయాలి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కలిసి ఒకరోడ్డు రెగ్యులేటర్ నిర్మించాలి ఇది అధికారోత్పత్తికి దోహదమిస్తుంది.

ఏప్రియల్ ఆఖరులోగా అవసర మరమ్మతులు చేయాలి ఆధునిక యంత్రాలతో క్రొత్త వర్షపాతాన్ని నిర్మించాలి పిట్లలో యేమాత్రం పొరబాటు జరిగినా ప్రమాదాలు తిరిగి తప్పవు

ధర్మవరం తాలూకా రెడ్‌క్రాస్ సంఘం

ధర్మవరం, నవంబరు 25. ధర్మవరం తాలూకా రెడ్‌క్రాస్ సంఘ సమావేశం స్థానిక హైస్కూలు అవరణలో కలెక్టరుగారి అధ్యక్షతన ఈమధ్యనే జరిగింది. సుమారు 2,000 మంది పౌరులు సమావేశానికి హాజరయారు జిల్లా కలెక్టర్ గారు, డా॥ యశోదమ్మ, డాక్టర్ నరసింహం, శ్రీ జి నారాయణశెట్టి, శ్రీ ఎస్ సుబ్బారెడ్డి ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు ధర్మవరం తాలూకా రెడ్‌క్రాస్ సంఘం కార్యదర్శి శ్రీ యు. వెంకటప్ప, శ్రీ బి. వి సుబ్బయ్య గారలు సంఘం నివేదికలను సమర్పించారు ఉపన్యాసాలయిన తరవాత విద్యార్థులు పాన్సిడ్రిల్ ప్రదర్శన లిచ్చారు. రాత్రి 7 గంటలకు హైస్కూలు విద్యార్థుల నాటకాలు ప్రదర్శించారు ఈ నాటికలను శ్రీ కె శ్రీనివాసాచార్యులు గారు ఈ సభికారకు ప్రత్యేకంగా వ్రాశారు అటల పోటీలలో గెలుపొందినవారికి జిల్లా కలెక్టరు గారు బహుమతులు పంచారు. వేష ధారణ పాటికలలో గెలుపొందినవారికి శ్రీ జి నారాయణ శెట్టి గారు బహుమతులు పంచి ఇచ్చారు (స్వ. వి.)

గుడివాడతాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభ

గుడివాడ, నవంబరు 26. ఈ నెల 22, 23 తేదీలలో తాలూకా ప్రాథమికోపాధ్యాయ తృతీయమహాసభ గంజి రామారావుగారి అధ్యక్షతకింది జరిగింది పెద్దపుద్యోగస్థులతోటాలు తిగ్గించి పుపాధ్యాయులకు ఎక్కువ జీతాలివ్వాలని రామారావుగారన్నారు. శ్రీ పెన్నుపాటి లక్ష్మయ్యగారు పుపాధ్యాయుల కష్టాలను వివరించారు తిరువాతి శ్రీ టి వెంకటరత్నంగారు అధ్యక్షులుగా, జి. మోహన్నేశ్వరావుగారు కార్యదర్శిగా మొత్తం 18 సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు డిటెస్టక్ పద్ధతి పుపసంహరించాలనీ, స్థానికసంస్థలలో పుపాధ్యాయులకు ప్రత్యేకసీట్లు రిజర్వచాలనీ జిల్లా బోర్డు అధ్యక్షుడు ఉపాధ్యాయసంఘ వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోరాదనీ తీర్మానాలు చేశారు.

విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం

అవసరమని విద్యాశాఖ డైరెక్టర్ ఉద్బోధ

విజయనగరం నవంబరు 25: ఈ 28వ తేదీ ఉదయం 9 గంటలకు మహారాజా కళాశాల వసతి గృహావరంలో నూతన భవన నిర్మాణానికి చెన్నరాష్ట్ర విద్యాశాఖాధిపతి శ్రీ ఎస్ గోవిందరాజులు నాయుడుగారు శంకుస్థాపనోత్సవం చేశారు సభకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ డా॥ వాసిరెడ్డి కృష్ణగారు అధ్యక్షత వహించారు వాటి ఉదయం మాతీమహాలులో పైకళాశాల ప్రిన్సిపాలు డా॥ ఎ ఎల్ నారాయణగారు అతిథులు గౌరవార్థం అల్పాహారపు విందు ఏర్పాటు చేశారు

శంకుస్థాపన మహోత్సవం సంగీత కళాశాల బాలబాలికల ప్రార్థనలతో ప్రారంభమైంది తిరువాతి వసతి గృహవాసులు కాలేజీ విద్యార్థులు కలిసి గౌరవనీయులైన అతిథులకు హృదయపూర్వక స్వాగతి పత్రాలు సమర్పించారు డా॥ నారాయణగారు వసతి గృహ పూర్వచరిత్ర సంక్షిప్తంగా చెప్పి, ఈ నూతన భవన నిర్మాణానంతరం మరికొంత మంది విద్యార్థులు సుఖంగా జీవింపవచ్చునని వసతి గృహావాసం విద్యార్థులలో ఏకత్వాన్ని పెంపొందించి క్రమశిక్షణ నేర్పజాలిందనీ అన్నారు. పోతోక్తంగా కంకుస్థాపన జరిగింది తదనంతరం శ్రీ గోవిందరాజులు నాయుడుగారు తెలుగులో మాట్లాడుతూ, విద్యార్థివసతి గృహాలే విద్యార్థుల ప్రవర్తనలో గలలోపాల్ని సవరింపగలవనీ, కలసిమెలసి జీవించడంవల్ల సహనబుద్ధి అధికమౌతుందనీ అన్నారు ఈ సభికు తినను ఆహ్వానించినందుకు కృతజ్ఞత తెలియజేశారు సభాధ్యక్షులైన డా॥ కృష్ణగారు విశ్వవిద్యాలయంవారు కూడా విద్యార్థివసతి గృహాలు ప్రతికళాశాలకు అనుబంధంగా ఉండాలని నిర్ణయించారనీ, కళాశాలలో గల విద్యార్థులలో నూటికి పదిమందైనా నివసించడానికి తగినవసతి గృహాలు ప్రతి కళాశాలకు ఉండాలనీ చెప్పారు కార్యదర్శి వందన సమర్పణం తరువాత, "జనగణమన"తో సభ ముగిసింది.

సభానంతరం అతిథులు ప్రిన్సిపాలు గారితో కలసి వసతి గృహమును, భోజనశాలను, ఆటస్థలములను చూచారు. తిరువాతి మహారాజా వారి పైన్సు, అర్ట్స్ కాలేజీలను చూచారు

ఆ నాటి మధ్యాహ్నం బి. ఇడి విద్యార్థులు అతిథులకు మాతీమహాలులో విందు చేశారు. తిరువాత బి ఇడి విద్యార్థి సంఘ ప్రారంభోత్సవసభ పైన్సు కాలేజీ ఆవరణలో జరిగింది. సభికు పురప్రముఖులు పలువురు వచ్చారు సభా ప్రారంభాన్ని కళాశాల ప్రిన్సిపాలు డా॥ నారాయణగారు అతిథుల్ని సభ్యులకు పరిచయం చేశారు.

తిరువాత అతిథులిద్దరికి బి. ఇడి విద్యార్థి సంఘం స్వాగతపత్రాలిచ్చింది మహారాజా కళాశాల ఉపాధ్యాయ సంఘంవారు స్వాగతపత్రాలను ముద్రచేసి దంతపు పెటికలలో ఉంచి సమర్పించారు.

శ్రీ గోవిందరాజులు నాయుడుగారు మాట్లాడుతూ మరల ఉపాధ్యాయునిగా పుట్టి లేకుండా ఎన్నుకొనబడిన డా॥ శ్రీ కృష్ణగారిని, వారి నా విధంగా ఎన్నుకొన్న ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెటును అభినందించారు వారి ఉపన్యాసంలో విద్యార్థుల పెద్దలు ఉపాధ్యాయులతో సహకరించినగాని విద్యార్థుల వికాసానికి అవకాశం లేదన్నారు. విద్యార్థులు కాయకష్టాన్ని నిరసనభావంతో చూడరాదనీ, దేశ సౌభాగ్యానికి పురోగమనానికి తోడ్పడాలని ఉద్బోధించారు విద్యారంగంలో నూతన ప్రయోగాలు అవసరం చేయడం అవసరమనీ, ఏ విధానమైనా త్రికాల బాధితమని ఊహింపరాదనీ చెప్పారు. ఉపన్యాసము గిస్తూ తమకు స్వాగతపత్రాలనిచ్చిన సంఘాలకు కృతజ్ఞత తెలిపారు

అధ్యక్షులు సభాసమాపక వాక్యాలలో విద్యారంగాన్ని ప్రయోగాల అవసరాన్ని తామూ డాసరిస్తాంచామనీ, అయినప్పటికి, నేటి పాఠాల విద్య సామాన్య విద్యార్థినే దృష్టిలో పెట్టుకొన్నది కాని ప్రత్యేక ప్రావీణ్యం గల విద్యార్థులకు ఎవిధంగానూ తోడ్పడదనీ అన్నారు తమ్మభివందించిన వివిధ సంఘాలకు తమ కృతజ్ఞత తెలిపారు

ప్రిన్సిపాలుగారు విశ్వవిద్యాలయ రజతోత్సవనిధికి మహారాజా కళాశాల ఉపాధ్యాయులు కలిసి కానుకగా నిచ్చిన 1001 రూపాయలను కృష్ణగారికి సమర్పించారు వారు కృతజ్ఞతతో అందుకొన్నారు కార్యదర్శి వందనాలతో సభ ముగిసింది సభా సంకరం పీఠాగానం, నాటకప్రదర్శనం జరిగినది.

గుంటూరు, నవంబరు 30. ఇంగ్లీషు ఒక విశేషభాషగా ఎలాబోధించాలో తెలియజేసేందుకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆంగ్లోపాధ్యాయుల సంఘం వారు హైస్కూలు ఉపాధ్యాయుల కోసం ఒక గోష్ఠినిగుంటూరులో డిసెంబరు 8 మొదలుకుని వాల్గు రోజులపాటు యేర్పాటుచేస్తారు. మదరాసు లోని బ్రిటిషుకౌన్సిల్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీ యస్. సి జిమాన్స్ పైడాపేట ట్రెయినింగు కాలేజి ప్రిన్సిపల్ లెక్చరర్ యస్ యల్ బిల్లాస్ గార్లు ఈ గోష్ఠి కార్యక్రమాలు నడిపిస్తారు.

పొగతోటల బుడ్డతెగుళ్లకు తిరుగులేనిమందు

కృష్ణాజిల్లా పొగాకు మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి సూచన

నూజివీడు, నవం 27: పొగతోటలకు నిపరితంగా నష్టం కలిగించే "బుడ్డ" తెగులుకు కృష్ణాజిల్లా పొగాకు పేరుసేవక మార్కెటింగ్ కమిటి కార్యదర్శి శ్రీ కె రఘునాథరెడ్డిగారు వక్కటే నివారణోపాయం కని పెట్టారు

ఒకవిధమైన పురుగు పొగాకుమీద గ్రుడ్లు పెడతాయి ఆ గ్రుడ్లు పురుగులై చాలా లేతగానున్న పొగాకు కాడకు పెద్దరంధ్రములేసి మొక్క యొక్క అడుగు కాండంలోనికి ప్రవేశించి, వేర్లనుంచి ఆకులకు సరఫరాఅయ్యే రసాన్నంతా లాగేస్తుంది ఈవిధంగా ఆ పురుగు స్థావర మేర్పరచుకొన్న కాండం కొంచెం లావుగా వుంటుంది అంతేగాక ఆకులు ఒడిలివుంటాయి మొక్క గిడసబారి ఎర్రగా వుంటుంది ఈ గుర్తులనుబట్టి ఆ మొక్కకు "బుడ్డ" తెగులు వచ్చినట్లు తెలుసుకోవచ్చు

వ్యవసాయ శాఖవారు సప్లయిచేసే "అగ్రిసైడు" మందును పిచికారీ ద్వారా పొగమొక్క వాచి ఉబ్బెత్తుగా నున్నచోట ఎక్కించాలి అంతితేతో ఆ పురుగులన్నీ అవి ఏ దశలో నున్నా సరే బయటికి కొట్టుకుని వస్తవి లేదా మొక్కలోపలనే చచ్చిపోతవి శ్రీ రఘునాథరెడ్డిగారు కని పెట్టిన పద్ధతి ఇదే

స్థానిక వ్యవసాయశాఖ డిప్యూటీ డిమాన్‌స్ట్రేటర్ ఆదివారాయణ మూర్తి గారిద్వారా నూజివీడులో ప్రముఖ రైతులలో ఒకరైన శ్రీ ముక్కేన వెంకటచలపతిరావుగారిని కలుసుకొని నూడిపీడు సమీపంలోని ముక్కొల్లుపాడు గ్రామంలో పైవిధంగా కొన్ని పొగ మొక్కలకు చికిత్స చేశారు

మర్నాడు అక్కడికి వెళ్లి చూడగా అదివరకు ఒడిలిపోయిన మొక్కలు చక్కగా లేచి నిలబడినవి అంతేగాక ఆకులు పెరుగుదల కూడా చక్కగా నున్నది. ఈ చికిత్స ఎలా చేయవలసిందీ శ్రీ చలపతిరావుగారు రైతులకు ప్రయోగాల ద్వారా చక్కగా వివరించారు

ఒక వేళ పొగవారుకే యీ "బుడ్డ" వ్యాధి తలిగితే వారు గనుపూర్వజ్ఞే ముందు యీ అగ్రిసైడ్ ఇంజక్షను లివ్వాలి. తోటలో యీ బుడ్డ వ్యాపించిన సందర్భంలో మొక్కలకు ఆపరేంగానే తీ ఇంజక్షను లివ్వవచ్చు పొగవారుకు వచ్చే "బుడ్డ" తెగులుకు ఇది తిరుగులేని మందు ఈ ఇంజక్షను చేసిన తరువాత తోటంతా "సుజరాల్" మందు చల్లితే ఇక ఆ వ్యాధి రావాలన్నా కలిపించదని చెప్పుతున్నారు.

మామిడితోటలకు చికిత్స

మామిడిచెట్టు ముందు గెలవేసి తరువాత పూతపూయును. పూతతినువచ్చే "తేనెదుంబు" తెగులు నివారణకు కూడా శ్రీ రఘునాథరెడ్డిగా రొక చికిత్స సూచిస్తున్నారు. మామిడిచెట్టు పూతపుయ్యడానికి అనుగుణంగా గెల వెయ్యగానే "సుజరాత్" అనే మందును ప్రత్యేక పాధవంతో చెట్టుంతా చల్లివట్టయితే మామిడిపూత రాలిపోదని ఆయన సలహా. ఈ విధంగా మామిడిచెట్టుకు చికిత్స చేసిన రైతులే పూర్తిగా ఒక రిద్ద రున్నారు ఇది చాలా మంచి చికిత్సఅని వారు చెపుతున్నారు. ఇందుకయ్యే ఖర్చుకూడా చాలా తక్కువ మహాఅయితే ఒక్కొక్క చెట్టుకు 8 అణాలు ఖర్చవుతుంది ఈ మందు. ప్రత్యేక పాధనాలు వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్ల వద్ద లభిస్తవి పొగతోటల "బుడ్డ" తెగులు నివారణకయ్యే ఖర్చులు కూడా చాలా తక్కువ ఈ పద్ధతిని ఆంధ్రదేశంలోని రైతులందరు వినియోగించుకోవాలని శ్రీ రెడ్డిగారు అభ్యర్థిస్తున్నారు. (స్వ వి)

గోదావరిడెల్టా రొటేషన్ రైతుల బాధలు

పవుడూరు నవంబరు 27: శ్రీదకిక నరసింహంగారిలా ప్రకటిస్తున్నారు

ప్రతిసంవత్సరంగోదావరి డెల్టాలో మాగాణిభూములకి దాళ్వాపంట రొటేషన్ పద్ధతిమీద యిస్తున్నారు ఇది బ్రిటిషుప్రభుత్వపు మాయములోఖచ్చితంగా అమలు జరిగేది. కాని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి అవినీతి పెరిగింది శాసనసభ్యులు యిదివరలో పి డబ్ల్యు డి పుద్యోగులను పరిచయం చేసుకుని పరిచయ పుత్రిత్వం లేకుండా కొంతమంది రైతులకు నీరు సప్లయి చేయించేవారు. దీనివల్ల రొటేషన్ పద్ధతిపై ఆధారపడ్డ వారి భూములు నీటి సప్లయి జరుగుటలేదు భీమవరం రెండవ పంటకు రిమిషన్ యిప్పించవలసిందిగా రొటేషన్ రైతులు జమాబందీలో విన్నవించుకొన్నారు. నీటి సప్లయి విషయంలో దొంగ వ్యాపారం ఎక్కువయ్యేటప్పటికి ఎవరికి వారే అధికారులై పోయారు రొటేషన్ రైతులగోడు విని వారు లేరు. అధికారులతో మొర పెట్టుకుంటే అక్రమమార్గాలనుసరించే వారి బాధ దావానలమైయ్యామని సలహా యిస్తున్నారు చివరికిది దొమ్మీలు దెబ్బలాటలకు దారితీస్తుంది రాబోయే రెండోపంట కూడ్యం అందుచేత రొటేషన్ రైతులు రెవిన్యూమంత్రిగార్కి మహజరును పంపి అసాధారణంగా సాగుచేసే రైతులకు శిక్షవిధించేటటుగా ఒకశాసనం చేయించమని కోరాలి.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘ నూతన సభ్యులు

హైదరాబాద్ మహాసభకు వివిధజిల్లాలనుండి ఎన్నికైన ప్రతినిధుల పూర్తి జాబితా

జనవరిలో హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత కాంగ్రెస్ మహాసభకు ఆంధ్రజిల్లాలనుండి ఈ దిగువవారు ప్రతినిధులుగా ఎన్నికైనారు వీరే రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యులు

ఇంకా 16 స్థానాలకు మాత్రం ఎన్నిక జరుగవలసి వుంది

శ్రీకాకుళంజిల్లా

శ్రీ కెండి మూర్తన్న (పెక్కలి) జనాబ్ అబ్దుల్ రహీమాన్ ఖాన్ (నాపాడ - పలాస) బి యం రెడ్డి (ఇచ్ఛాపురం) మాదెపల్లి కామేశ్వరరావు (పోంపేట) టంకాల శశిభూషణ మూర్తి (నరసన్నపేట) హనుమంతు పట్నాయకుడు (పలటలగం-జాలమూరు) త్రిపురన రంగనాథరావు (శ్రీకాకుళం-గార) తమ్మినేని పాపారావు (అమదాలవలస - దగరికటకం) లుకలాపు లక్ష్మణదాసు(పాతిపట్నం) గదెల చంద్రయ్యనాయుడు (హిరమండలం-కొత్తూరు) పుంగాకు జగన్నాథం (పర్లాకిమిడి) పోలాకి సూర్యనారాయణ (చీపురుపల్లి, పైడిపరసింహం అప్పారావు(బూర్జ-పాలకొండ)భాస్కరంగనాథ పట్నాయక్ (పిరిపుటం) కరిమెర్ల కుమారస్వామి (గారుగుబిల్లి-పార్వతీపురం) కొత్తపల్లి నరసయ్య (పాలూరు) దాకిటి అప్పలస్వామి (బుక్కువ) కోటగిరి సీతారామస్వామి (బొబ్బిలి - శీతానగరం) పెద్దింటి రామస్వామినాయుడు (బొబ్బిలి-ప్రధి) పెద్దాడ జగన్నాథం (షేక్ మహమ్మద్ పురం).

పరంపురం, సనుపురం, శత్రుపురం, పార్వతీపురం, రాజాం, వియోజక వర్గాలలో తగిన పభ్యత్వం లేకపోవడం చేత ఎన్నికలు జరగలేదు

విశాఖపట్నంజిల్లా

విజయనగరంతూర్పు శ్రీ పూసపాటి మాధవవర్మ విజయనగరం సెంట్రల్ పసుమర్తి విరభద్రస్వామి విజయనగరం వెస్ట్ పి. యల్. యన్ రాజు, రెడ్డిపల్లి కాసిరెడ్డి పాపయ్య భోగాపురం బొల్లు చిన సత్యనారాయణ కొత్తం గొర్రెపాటి బుచ్చిఅప్పారావు కొత్తవలస తీగల వెంకటరమణయ్య విశాఖపట్నం బస్తీ బి జి యం. ఏ నరసింగరావు విశాఖపట్నం రూరల్ తాటికొండ నరసింగరావు అనకాపల్లి తాలూకా బండారు అప్పలనాయుడు ఎలమంచిలి మిస్సుల సూర్యనారాయణమూర్తి చోడవరం బొడ్డేల రామమంతిరావు వడ్డాది భూపతిరాజు సత్యనారాయణరాజు మాడుగుల ఇలపకుర్తి సత్యనారాయణ నరసీపట్నం తాలూకా మూకల సత్యనారాయణ కోరాపుట్టి గూడెం యం. వి. కృష్ణారావు అనకాపల్లిబస్తీ కోరుకొండ సుబ్బరాజు నరసీపట్నం దండు రామమూర్తిరాజు నరసీపట్నంబస్తీ రాజాసాగి సీతారామరాజు

తూర్పు గోదావరిజిల్లా

అంతర్వేదిపాలెం. శ్రీ మారిశెట్టి వెంకటస్వామి నాయుడు నరేంద్రపురం మంతెన వెంకటసూర్య సుబ్బరాజు కొత్తపేట పెన్మెత్సా సత్యనారాయణరాజు అమలాపురం కళా వెంకటరావు చెయ్యేరు గాదిరాజు రామరాజు కొత్తరమూడి పల్లెవెంట్రావు బిక్కవోలు పుండలపల్లి సత్యనారాయణమూర్తి రామచంద్రపురం యస్ బి పి పట్టాభి రామారావు పల్లిపాలెం మల్లిఖార్జునపల్లం రాజా యండమూరు చిరుడ సూర్యనారాయణ పామర్రుకోట యేలేటి పద్మరాజు కాకినాడ మొసలికంటి తిరుమలరావు తుని రాజావస్తవాయి వెంకటకృష్ణరాజు పిఠాపురం రావు అప్పయ్యారావు గొల్లప్రోలు పర్వతశుర్రాజు పెద్దాపురం కోటరామస్వామి ప్రత్తిపాడు పంటం దోరయ్య భిద్రాచలం పరమార శెట్టిపాని ప్రసాదరావు మండపేట బిక్కిన వెంకటరత్నం ఏలేశ్వరం పంతం ప్రసాదరావు రాజమండ్రి దూడ వీరాస్వామి రెడ్డి బూరుగుపూడి తిప్పల వీరాస్వామి రఘుదేవ పురం మూరిన నరసన్న

పశ్చిమ గోదావరి జిల్లా

చింతలపూడి- శ్రీ మల్లారెడ్డి శేషగిరిరావు ఏలూరు పెదపాడు ముల్పూరి రంగయ్య దెందులూరు భీమడోలు వడ్డపల్ల సత్యనారాయణ తాడేపల్లిగూడెం ఉంగుటూరు యస్ ఆర్ సి పి మూర్తి భీమవరం వీరవాసరం కల్లపరాజు వెంకట తిరుపతిరాజు ఉండి బొందాడ ఆకివీడు మల్లవరపు వెంకటకృష్ణరావు ఆచంట జిన్నూరు అల్లూరి సత్యనారాయణరాజు పాలకొల్లు దొడ్డిపట్ల గుడిమెట్ల గంగరాజు మొగల్తూరు నరసపురం రాజా కాళర్లపూడి అప్పల నరసింహరాజా బహద్దరు కొవ్వూరు గోపాలపురం ఆలూరి బాపిసీరు పోలవరం తాలూకా ప్రతివాది భయంకరం గాదార్యులు గణపవరం ఆలంపురం పెంటపాడు నుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి అత్తిలి పెనుమంత్రి పెనుగొండ చేకూరి వెంకట రామరాజు నిడదవోలు దేవరపల్లి గారపాటి వెంకటస్వామి (తణుకు పెరవలి నియోజకవర్గంలోని అభ్యర్థులంతా తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నందువల్ల ఎన్నిక జరగలేదు. కుద్రాసు విద్యాశాఖ మంత్రి శ్రీ యం వి కృష్ణారావుగారు కోరాపుట్టి-గూడెం నియోజకవర్గంనుంచి కూడ ఎన్నుకోబడ్డారు వారే నియోజకవర్గం కోరుకొంటారో యింకా తెలియలేదు తరువాత దీన్ని గురించి తెలియజేస్తాం)

తూర్పు కృష్ణా

దివి- శ్రీ విశ్వేశ్వరరావు కృష్ణమూర్తి చల్లపల్లి తుమ్మల వెంకట కృష్ణరావు కాజ జేములమూర్తయ్య బందరుపట్టణం విన్నకోట రామలింగం గుడివాడతూర్పు మాగంటి అంకినీడు కైకలూరు పొన్నాడ శ్రీ రామచంద్రుడు బందరుకూరల్ పి స్వాంతి పైడేశ్వరరావు (గుడివాడ వెస్టు నియోజకవర్గంలో కోస్టువారి ఇంజక్షన్ ఉత్తర్వునుపరించి ఎన్నిక జరపబడలేదు)

పశ్చిమ కృష్ణా

విజయవాడతాలూకా వస్టుఅయ్యదేవర కాళేశ్వరరావు, ఉయ్యూరు కాకాని వెంకటరత్నం, తిరువూరు పేటబాపయ్య, విజయవాడపడమర మరుమిల్లి చిట్టిఅప్పలస్వామి, విజయవాడతూర్పు ఇవటూరి కోటేశ్వరరావు, గన్నవరం కూకలరామస్వామి, విజయవాడతాలూకా తూర్పు మద్దాలి జగన్నాథం, నందిగామ, జగ్గయ్యపేట, మక్కిడ్డపేట ఫిర్కాలు-కేసాల బుచ్చిరామశ్రేష్ఠి, కంచికర్ల దామలపాటి వెంకటప్పయ్య, నూజివీడు తాలూకా చింతపట్ల రంగారావు

గుంటూరు జిల్లా

అమృతలూరు-శ్రీ కల్లూరి చంద్రమౌళి, చేబ్రోలు ఆలపాటి వెంకట్రామయ్య,గుంటూరుబస్తీ మద్దిసుందర్శనం, గుంటూరు రూరల్ గుజ్జల రామకోటిశ్వరరెడ్డి, పెదకాకాని పిరుం బాక శ్రీరాములు, తాడికొండ తులూబందుల నాగేశ్వరరావు, సురజాల బొజ్జా ఆదినారాయణ, దుద్దుకూరు గోరంట్ల పెద్ద వీరయ్య,తూచివర్లాడివసకాకోటయ్య, అచ్చంపేట పెలుపటిట వెంకట్రామారావు, పొన్నూరు రామనేని నారాయణ, నరసరావుపేటపానివరపి వెంకటరెడ్డి కొమ్మలపాడు కాసు బ్రహ్మానందరెడ్డి, చిలకలూరుపేట బొల్లినేని నాగయ్య, కొలిపర లంకిరెడ్డి లక్ష్మీరెడ్డి చీరాలబస్తీ కోటరామయ్య రేపల్లె కొల్లూరు సాంబమూర్తి పర్చూరు భోవనం కోటిరెడ్డి బాపట్ల మంతెన వెంకట్రాజా దుగ్గిరాల వెనిశళ్ళ సత్యనారాయణ, చిమకొండ తుత్తినేని కోటయ్య వెల్లంపల్లి గట్లపల్లి వెంకటప్పయ్య పత్తెవపల్లి వెలుగూరి శివరయ్య,శివరంగిపురం గుంటుపల్లి శివరామకృష్ణయ్య (ఒంగోలు తాలూకాలోని రెండు నియోజకవర్గాలలోను తగిన పభ్యత్వం లేనందున ఎన్నికలు జరగలేదు)

నెల్లూరు జిల్లా

నూన్లూరుపేట-శ్రీ మోపెర్ల హనుమంతరావు, రాపూరు యేబూరు తళ్ళూరయ్యనాయుడు, వెంకటగిరి శ్రీ పాడిలేటి వెంకటస్వామిరెడ్డి గూడూరు - వేమారెడ్డి శ్రీనివాసులు నెల్లూరుతాలూకా - వంగల్లు కోదండరామిరెడ్డి నెల్లూరుబస్తీ-ఏ సి సుబ్బారెడ్డి ఆత్మకూరు-కోరుబత్తినచిన్నయ్య, కొవ్వూరు, పడమర- బెజవాడ గోపాలరెడ్డి కొవ్వూరు తూర్పు-బొమ్మి శేషరెడ్డి కావలి-కూసం వరపారెడ్డి ఉదయగిరి-గణపం కృష్ణారెడ్డి కందుకూరు దక్షిణం-మిట్టపల్లి రాధాకృష్ణయ్య కందుకూరు ఉత్తరం-పెన్నెలకంటి రాఘవయ్య కనిగిరి-కొసుమూల కొండారెడ్డి పొదిలి-మాకినేని వరప్పనాయుడు దర్శి-సుంకర వారపరెడ్డి

చిత్తూరు జిల్లా

కుప్పం-త్రినివాస అయ్యంగారు పలమనేరు-కె శ్రీనివాసులు చెట్టి పుంగనూరు-బడల కృష్ణమూర్తి పుట్టు-టి యన్. వెంకటసుబ్బారెడ్డి తిరుపతి-ఆర్. నాదమునిరెడ్డి ఏర్పేడు-నెలుబల్లి మునిరెడ్డి కాళహస్తి-టి కె టి యన్ ఆర్. తాతాచారి పేపంశేరి-యన్ పి చెంగల్వరాయనాయుడు తిరువంపల్లె-పి వెంకటారెడ్డి చంద్రగిరి-టి సి విశ్వనాథనాయుడు మదనపల్లె-యం వి పాపన్నగుప్త చిత్తూరు-వి బాబునాయుడు గుర్రంకొండ-వి వి పాపన్నగుప్త తిరుత్తని తూర్పు-యస్ దొరైస్వామిచెట్టి

కడప జిల్లా

జమ్మలమడుగు-శ్రీ టి పుల్లారెడ్డి రాజంపేట-కోడూరు-పి. పార్థసారథి కమలాపురం-పి బాసిరెడ్డి జమ్మలమడుగు రామిరెడ్డి రాయచోటి-యస్ ఏ వీరరుసాహెబ్ కడప-యం వీరారెడ్డి పులివెందుల-వై వి కొండారెడ్డి లక్కిరెడ్డిపల్లి-కె కోటిరెడ్డి సిద్దాటు-సాలం నారాయణరెడ్డి రాజంపేట-వి. ఆర్. సత్యనారాయణ (ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సభ్యులజాబితా పంపిణందువల్ల ఎన్నికలు నిలిపివేయబడ్డాయి)

కర్నూలు జిల్లా

కోయిలకుంట్ల-శ్రీ కోపిరెడ్డి జాగిరెడ్డి నందికొట్కూరు-మద్దూరి సుబ్బారెడ్డి నంద్యాల-గోపవరం వెంకటరెడ్డి మార్కాపురం - జంకె రామిరెడ్డి కంధం-అర్తవీడు-వి సి నాగిరెడ్డి ధోన్-పి వెంకటశేషగిరి పత్తికొండ-యల్ గోవిందారెడ్డి కర్నూలు తాలూకా తూర్పు-భాయి రాములింగారెడ్డి కర్నూలు తాలూకా పడమర శ్రీనివాసులు తాలూకా పడమర శ్రీనివాసులు

ప్రొద్దుటూరు తాలూకాలో కొటక పరిస్థితులు

పట్టణ కాంగ్రెసు సంఘం ప్రకటన

ప్రొద్దుటూరు, నవంబరు 28 ఈ తాలూకాలో ప్రొద్దూరు, మైదుకూరు ఫిర్కాలలో కొన్ని చేల ఎకరాల భూములు వర్షాభావంవల్ల ఎండి పోయినవని ప్రొద్దుటూరు పట్టణ కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ పాల వెంకట సుబ్బారాయుడుగారొక ప్రకటన చేస్తున్నారు మద్రాసు శాసనసభ్యులు కందాల బాల నారాయణరెడ్డి, ప్రొద్దుటూరు కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ రావుల మునిరెడ్డి, కార్యదర్శి శ్రీ పాల వెంకట సుబ్బారాయుడుగారు పది రోజులపాటు ఆగండు ఫిర్కాలలో పర్యటించి అక్కడి రైతుల పరిస్థితులను స్వయంగా పరిశీలించి వచ్చారు చింతపంటచెరువు పూర్తిగా ఎండి పోవడంవల్ల దానిక్రింద సాగయే భూములన్నీ దెబ్బతిన్నవనీ, కాసికెనాల్ లో నీళ్లు లేనందువల్ల మళ్ళీ దుర్భర పరిస్థితి లేర్పడగల సూచనలు కనిపిస్తున్నవనీ చేసిన పారిశ్రామికులకు రాష్ట్ర ప్రముఖ మంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు సూచించిన సహాయం కేంద్రం చెయ్యడం చాలా అవసరమనీ ఆ ప్రకటనలో నున్నది

ఉరవకొండ తాలూకాలో క్షామ సూచనలు

ఉరవకొండ, నవంబరు 24: ఈ తాలూకాలో వర్షాలు లేకపోవడంచే ముంగారి పంటలు పూర్తిగా వాళిపోయాయి హింగారి పంట పెట్టే సమయానికి వాలుసు చినుకులు పడ్డాయి కాని మళ్లీ వర్ష

ముడిపదార్థాల ధరల కుదురుబాటు

సమితి ఆర్థికసంఘ సూచనలు

న్యూయార్కు, నవంబరు 29: ప్రపంచంలో ముడిపదార్థాల ధరలను కుదుటపరిచేట్లు చేయటంకోసం వివిధ దేశాల ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలని సమితి ఆర్థికసంఘం పెడోక తీర్మానంలో సూచించింది.

అలాంటి విధంగా ఉన్నవి: (1) కొత్తధరలు దేశపురోభివృద్ధిలో కలిగించే మార్పులను గమనించాలి. (2) వ్యాపారపరిస్థితులను మితిమీరి ఎగుడు దిగుడుగా పోకుండాని అనుకూలతి స్తే వచ్చే పరిస్థితులన్నిటిని గమనించాలి (3) ముడిపదార్థాల దిగుమతులపై నిషేధాలను తొలగించేంతవరకూ పడిలించాలి (4) ముడిపదార్థాలనూ, తయారయిన వస్తువులను మార్చిడి చేసుకుంటూ రెండు పక్షాల దేశాలూ కానీ, అంతకన్నా ఎక్కువ దేశాలు కానీ ఒప్పందాలు చేసుకోవాలి.

పరటా వ్యాపారానికి అమెరికా విముఖత

లేక్సక్సెస్, (న్యూయార్క్), నవంబరు 27: త్రయీయ సుపోపంగా నూతనతరం ప్రథమ కార్యాయం ఇప్పటికు ప్రపంచ వాణిజ్యం ముడిపదార్థాలు ఉత్పత్తిచేసే దేశాలకు అనుకూలంగా పరిణమిస్తున్నదని, ఆర్థిక పరిణామాలను సమతుల్యంగా పాటిస్తే ఈ పరిస్థితి కొంతకాలం కొనగలదని, అమెరికా అభిప్రాయపడుతున్నది. ప్రపంచవాణిజ్యంలో ముడిపదార్థాలకు, తయారీ సరకులకు వర్తా పేసుకొనే ప్రమాణాలను నిర్ధారణ చేసుకోవాలనే సూచనకు అమెరికా అంగీకరించకపోవడానికి కల ముఖ్య కారణాలలో ఇది ఒకటి. ఆ సూచన క్రమంగా ప్రపంచవాణిజ్యంలో ఒక విధమైన కంట్రోలుకి దారితీయగలదు.

గతివారం పక్కరాజ్య సమితికి జనరల్ ఎసెంబ్లీ ఆర్థిక సంఘంలో అమెరికా ప్రతినిధి యు ప్రతినిధి ఇసిడార్ లూబిన్ ఈ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ముడి వస్తువులు, తయారీ సరుకుల వినిమయానికి ఉచితములైన, న్యాయములైన ప్రమాణాలను నిర్ణయించాలని అర్థంపైనా ప్రతిపాదించిన తీర్మానంపై ప్రసంగిస్తూ ఆయన ఈ భావాలను ప్రకటించారు.

లూబిన్ తన ఈ అభిప్రాయానికి ఆధారంగా, ఇటీవల ప్రపంచ వ్యాపారం అవధికారికంగా జరిపిన పరిశీలనల ఫలితాలను ఉటంకించారు. ఈ పరిశీలనను బట్టి ముడిసరుకులు ఉత్పత్తిచేసే దేశాలు 1948 జనవరికీ, 1949 సెప్టెంబరుకీ మధ్యకాలంలోకన్న 1950 లో కొంతమేరకు డాలర్లు, 1951 లో 820 కోట్ల డాలర్లు విదేశ వాణిజ్యాలను అధికంగా సంపాదించుకొనగలిగినవి.

గోవధ నిషేధం

కేంద్రం శాసనం చేయదని నెహ్రూ ఉద్ఘాటన

పూంచి, నవం 29: దేశంలో గోవధను నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం శాసనం చేయడానికి తా మెన్నటికీ సమ్మతించరని జవహర్‌లాల్ నెహ్రూ ఇక్కడ ఉద్ఘాటించారు. ఆయా ప్రాంతాల ప్రజల అభిమతాలు తెలుసుకోకుండా దేశానికంతటికీ కలిపి ఇటువంటి శాసనాలు చెయడం పూర్వసంప్రదాయాలకూ సిద్ధాంతాలకూ విరుద్ధమన్నారు. కావాలిస్తే ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు శాసనాలు చేసుకోవచ్చునని కూడా అన్నారు.

గోవధను నిషేధించాలని నినాదాలు చేసేవారి ఉద్దేశం మతితత్వాన్ని రెచ్చగొట్టడంతప్ప మరేమీ కాదు. రాజకీయ ప్రయోజనం ఉద్దేశించే వీటి ఇట్టి మత్సరవాదాన్ని ప్రజలు చెవిని పెట్టరు. ఈ విధానాలు చేసేవారు గోవుల సంరక్షణకు, పోషణకు పూనుకొంటే నిజంగా ప్రశంసించవచ్చు. హిందూమహాసభ, ఆర్. ఎస్.. ఎస్ సంఘం మొదలైన మతితత్వ వ్యవస్థలు దేశశాంతికి భంగం కలిగించాలని చూస్తున్నాయి. ప్రజల దృష్టిని ప్రధాన ఆర్థిక సమస్యలపైనుంచి తప్పించి మతద్వేషం రెచ్చగొట్ట చూస్తున్నాయి. రాజులూ, జాగీర్దార్లు, జమీందార్లు ఈ మతితత్వ సంస్థలకు తోడ్పడరాదని హెచ్చరిస్తున్నాను.

ఇంతవరకూ హిందూ మహాసభను ఉదారంగా చూస్తున్నాము. ఆ సభ ఇట్లాగే విభేదాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదారిపట్టిస్తూనే వుండేటట్లయితే కఠినమైన చర్యలుతీసుకోవలసివస్తుంది. దేశంలో విశ్వమత్యం అవసరం. ప్రజలు పూర్వచరిత్రనుంచి గుణపాఠం నేర్చుకోవాలి. జాతి శక్తియుక్తులన్న ప్రజల ఆర్థికస్థాయిని పెంపొందించేందుకు ఏకముఖంగా వినియోగం కావాలి. పంచవర్ష ప్రణాళికను సవరించాము. పదిహేనుకోట్లకు ఆ ప్రాంతాలలో జీవనాన్ని ప్రకటిస్తాము. ప్రజలలో అన్ని వర్గాలవారితోనూ సంప్రతించి దానిని తయారుచేశాము. అది సామాన్యమానవునికి మేలు ఒనగూర్చగలదని నా నమ్మకం. ప్రజలు దానిని అమలుచేయటంలో పూర్తిగా సహకరించాలి అని నెహ్రూ అన్నారు.

తర్వాత ఆయన సోషలిస్టు సమాజ నిర్మాణాన్ని కూడా తెలిపారు.

Edited, Printed & Published by S. Sambhu Praesad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

కేంద్ర వాణిజ్యశాఖ మాజీ కార్యదర్శి ప్రవర్తన

ప్రజాసభలో ప్రశ్నల పరంపర

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 30: మొన్న ప్రజాసభలో, వాణిజ్య పరిశ్రమలశాఖ యొక్క మాజీ కార్యదర్శి ప్రవర్తన పైన విచారణను గురించి శ్రీ కంచార్ల సుబ్రహ్మణ్యం (విజయనగరం) అడిగిన ప్రశ్నపై సభలో కొంత కలవరం రేగింది. (ఇందుపై పి. టి. ఐ. వార్తాసంస్థ పంపిన వివరాలు ఇదివరకే ప్రకటింపబడినవి. విషయ ప్రాధాన్యంబట్టి పార్లమెంటు ప్రశ్నోత్తరాలను ఇచట పూర్తిగా ప్రచురింపడమైనది) పాత కార్యదర్శిపై మాపీస అవినీతి నేరం తాలూకు పూర్తిఅయిందా? వాణిజ్య పరిశ్రమలశాఖలో మరెవ్వరైనా ఈ నేరం లోభాగస్థులా? ఆ పాత కార్యదర్శి ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేస్తున్నాడా? ఆ నేరం గురించి విచారణ జరిగి అతడు నిర్దోషి అని తేలటంవల్ల అతనిని తిరిగి పనిలో చేర్చుకున్నారా? అతడు లక్షరూపాయల పై చిలుకు విలువగల భవనాన్ని కట్టుకున్నాడనికూడా నేరంలో ఒక అంశమా - అని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. హోంశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్, అవిషయంతా ఇంకా విచారణలో ఉన్నది కాబట్టి, ఇప్పుడు ఏమీ చెప్పలేకున్నారు

శ్రీ సుబ్రహ్మణ్యం: దక్షిణాదినఒక సైకిల్ వ్యాపారం ఈ మాజీ కార్యదర్శికి లక్షరూపాయలకుపైగా ఇచ్చుకున్నట్లు పద్దుల పుస్తకంలో వ్రాసుకున్నాడట. అదేనా ప్రభుత్వం సాగిస్తున్న విచారణకు ఆధారం?

శ్రీ దాతార్: నాకు తెలియదు.

శ్రీమతి అనసూయాబాయి కాళే: ఆ కార్యదర్శి పేరు?

శ్రీ దాతార్: ప్రస్తుతం చెప్పటానికి వీలేదు.

శ్రీమతి కాళే: అతడు ఇంతకుపూర్వం వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యదర్శిగదా - పేరు చెప్పటానికి అభ్యంతరం ఎందుకు?

శ్రీ దాతార్: అయితే ఆపేరు అందరికీ తెలిసేఉన్నదికదా.

శ్రీమతి సుచేత: ఈ విచారణను మానుకోవాల్సిందిగా, కొన్ని కొన్ని కేసులు ఒత్తిడి తెలుస్తున్నవట. నిజమేనా?

డా॥ కట్టు: కేవలం అసత్యం.

శ్రీ శ్రీకంఠ నాయర్: ఆ ఉద్యోగిఇంకా పనిలోనే ఉన్నాడా?

శ్రీ దాతార్: ఉన్నాడు - కేంద్రప్రభుత్వంలోకాదు.

శ్రీ దామోదర మీనన్: ఎక్కడ ఉన్నాడు?

శ్రీ దాతార్: ఏరాష్ట్రం నుంచి వచ్చాడో ఆ రాష్ట్రానికే వెళ్లాడు.

శ్రీ యస్. యస్. మూర్తి: విచారణ ప్రస్తుతం ఏదశలో ఉంది?

శ్రీ దాతార్: దాదాపు చివరదశలోకి వచ్చింది. (నవ్వులు)

శ్రీ మోరే: అది సమాధాన లక్షణం కాదు. సరిగా ఏదశలోఉన్నది అని అడుగుతున్నాను.

శ్రీ దాతార్. ఇంకా పోలీసు విచారణ జరుగుతోంది.

శ్రీ హీరేక్ ముఖర్జీ: ఆరోపణలు ఇంకా ఉపసంహరింప బడలేదు కాబట్టి, అతనిని సస్పెండ్ చేసి లోపలనైనా మాట్లాడకలేకుండా. తెలియని విషయాలపై తెలియనట్లే సమాధానమిస్తారు. సంబంధంలేని ప్రశ్నలన్నీ వస్తాయని ఎలా ఊహించటం?

డిప్యూటీ స్పీకర్: సంబంధం వున్నదో లేదో స్పీకర్ తేల్చగలడని మంత్రి గమనించాలి. సంబంధంలేని ప్రశ్నలను స్పీకర్ చేయనివ్వడు. కాని మంత్రులు ప్రశ్నకు సంబంధించిన వివరాలను బాగా మననం చేసుకుని రావాలని సభివారు ఆశించటం తప్పుకాదు.

కటక్‌లో పోలీసులచే సోదాలు

కటక్‌లో ఈస్టరన్ మర్కంటైల్ కార్పొరేషన్‌పై వచ్చిన ఆరోపణలను పురస్కరించుకొని, ఈమధ్య పోలీసులు కొందరి ఇళ్లు సోదాచేశారా అని రాజ్యపరిషత్తులో మొన్న అడిగిన ఒక ప్రశ్నకు, హోంశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్, ప్రాథమిక విచారణ పూర్తి అయినదని, కాని సోదాల విషయం ఒరిస్సా హైకోర్టు ముందు ఉన్నది కాబ వివరాలను తెల్ప వీలులేదని చెప్పారు.

శ్రీ పి. జి. కే రెడ్డి: అధ్యక్షులు ఈ విషయంలో సభ్యుల హక్కుల్నిరక్షించాలి క్రిందటి సమావేశంలో ఇదే ప్రశ్నను అడిగితే, విచారణలో ఉన్నదన్నారు. ఇప్పుడు కోర్టుముందుఉన్నదంటున్నారు. కోర్టుపారు ఈసోదాలు సక్రమమానో కాదో తేల్చుతారు. కాని సోదాల వివరాలను తెల్పటంలో తప్పేమున్నది?

అధ్యక్షుడు: విచారణలో ప్రాథమిక భాగమే అయింది. సోదాలు కోర్టు ముందు ఉన్నాయి. అందువల్ల ప్రకటన చేసే వీలులేదు కాబోలు.

శ్రీ రెడ్డి. మేము సోదాల వివరాలను మాత్రమే అడుగుతున్నాము, అది అక్రమం కాదు.

శ్రీ రథ్: ఆగస్టు 15 నాడు ఒక విచారణ నివేదిక తయారుచేయబడింది. అసలు కాళ్ళాకేసుకొని చేసిన తప్పు ఏమీలేదు. ఎవరో కొందరు వ్యక్తులపై ఆరోపణలున్నాయి.

శ్రీ దాతార్: ప్రభుత్వం ఆ విషయమై ఆలోచించలేదు.

శ్రీ బి. పి. నాయర్: అతడి ప్రవర్తన పందేహాస్పదమైనదని, కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి తెలిపివారా?

డా॥ కట్టు: ఆ విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు.

శ్రీ కేల్పన్: అతడు ప్రస్తుతం మద్రాసు రెవన్యూబోర్డులో ప్రధాన సభ్యుడటగా?

శ్రీ దాతార్: సమాధానికి వ్యవధి కావాలి.

శ్రీ ఎ. యస్. సైగల్: ఈ నేరంలో ఇంకా ఎందరు ఉన్నారు?

శ్రీ దాతార్: (సమాధానం చెప్పలేదు)

శ్రీ ఫిరోజ్ గాంధి: అరెస్టు, విచారణ ప్రారంభంలో సస్పెండ్ చేసిన మాట నిజమా కాదా?

డా॥ కట్టు: అది మామూలుగా అవలంబిస్తున్న పద్ధతి కాదు. ప్రతి విషయం దాని బాగోగులను గురించి ఆలోచింపబడుతుంది.

శ్రీ ఫిరోజ్: ఈ విషయంలో, సస్పెన్షన్ అనేది జరిగిందా?

శ్రీ దాతార్: నేను గట్టిగా చెప్పలేను.

శ్రీ ఫిరోజ్: గట్టిగా చెప్పలేనంటే ఏమిటి?

ఇంతలో ప్రశ్నకాలం అయిపోయినట్లు డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు. తర్వాత కొంత కార్యక్రమం నడిచాక, తిరిగి శ్రీ ఫిరోజ్ గాంధి లేచి, "నాకు అధ్యక్షులు ఒక తీర్పు చెప్పాలి. ఇందాక నేను అడిగిన ప్రశ్నకు, ఉపమంత్రి తాను గట్టిగా చెప్పలేనని సమాధానమిచ్చారు. మంత్రికి జరిగిన సంగతి తప్పక తెలిసి ఉండాలి. అసలు ప్రశ్నలోనే ఈ వివరాలన్నీ ఉన్నాయి. ఉపమంత్రి చెప్పిన సమాధానాలు సభా సాంప్రదాయ యుక్తమైనవేనా?" అని అడిగారు.

శ్రీ గాడ్గిల్: తిరిగి ప్రశ్నంతా అడిగి, సమాధానాన్ని పూర్తిగా తెలుసుకోవచ్చు.

డిప్యూటీ స్పీకర్: ఇలాటి తీర్పు కోసం, ప్రశ్నకాలంలోనే అడిగి ఉండాల్సింది. గట్టిగా చెప్పలేను అంటే మంత్రివద్ద సమాచారం లేదన్నమాట. మంత్రులు ప్రశ్నకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా తెలుసుకొని రావటం అవసరం. అంతేగాని "నాకు తెలియదు" అని సమాధానం చెప్పేటట్లయితే, ఇంకా ప్రశ్నలను వేయటం దేనికి? ఏమేమి ప్రశ్నలు రానున్నవో కూడా మంత్రులు ఊహించుకొని తయారుగా రావాలి.

డా॥ కట్టు: మీరు మంత్రుల్ని గూర్చి చెప్పిన మాటలపై నేను కొంత చెప్తాను (చెప్పక్కర్లేదని గొడవ ప్రారంభం)

డిప్యూటీ స్పీకర్: వినండి-వినటం లో తప్పులేదు.

డా॥ కట్టు. మంత్రులు ప్రతి విషయాన్ని పాధ్యమైనంతవరకు ఆకళింపు చేసుకు నేవస్తారు. కాని చైనానుంచి పెరూ వరకుగల అన్ని సమస్యలపైనా మాట్లాడలేరుకదా. తెలియని విషయాలపై తెలియనట్లే సమాధానమిస్తారు. సంబంధంలేని ప్రశ్నలన్నీ వస్తాయని ఎలా ఊహించటం?

డిప్యూటీ స్పీకర్: సంబంధం వున్నదో లేదో స్పీకర్ తేల్చగలడని మంత్రి గమనించాలి. సంబంధంలేని ప్రశ్నలను స్పీకర్ చేయనివ్వడు. కాని మంత్రులు ప్రశ్నకు సంబంధించిన వివరాలను బాగా మననం చేసుకుని రావాలని సభివారు ఆశించటం తప్పుకాదు.

శ్రీ హీరేక్ ముఖర్జీ: అతన్ని వంటనే సస్పెండు చేయించటం విషయం ఆలోచిస్తారా? (ఈ సమయానికి అనేకులు సభ్యులు ఏకకాలంలో (ప్రశ్నలు ప్రారంభించారు)

డిప్యూటీస్పీకర్ శ్రీ అయ్యంగార్: అంతా ఏకకాలంలో మాట్లాడటం ఎలా సంభవం? ఉదయకాలము ప్రదర్శింపనివ్వను.

శ్రీ సుబ్రహ్మణ్యం: విచారణ మొదట్లో అతన్ని ఇల్లుదాటి పోనివ్వకుండా నిర్బంధించారా? (ముర్లీగొడవ)

శ్రీ ఆర్జాసింగ్: నా కొక సందేహం కలుగుతోంది—డిప్యూటీస్పీకర్ ఒక తీర్పు ఇవ్వాలి.....(గొడవ హెచ్చుతోంది.)

డిప్యూటీస్పీకర్: ఆర్డర్! ఆర్డర్!

శ్రీ సుబ్రహ్మణ్యం: (తిరిగి అదే ప్రశ్న వేశారు. మళ్లీ అనేకులు (ప్రశ్నలు వేయటానికి లేచారు.)

శ్రీ దాతార్: నాకు ప్రశ్న వినపడటం లేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం: మళ్లీ ఆ ప్రశ్న వేశారు.

శ్రీ దాతార్: నాకు ఆ విషయం తెలియదు.

శ్రీ మతి కాళే: ఆ ఉద్యోగియొక్క యోగ్యతలు, సేవాకాలం తెల్పగలరా?

శ్రీ దాతార్: అతడు ఐ. సి. యస్. ఉద్యోగి. ఎన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నాడో తెలియదు

శ్రీ భగవత్: అతన్ని సస్పెండ్ చేయకపోవటానికి కారణాలేమి?

30 మంది ఖాసీకొండజాతివారి అరెస్టు

తూర్పు పాకిస్థాన్ చర్యను అస్సాం ఆక్షేపణ

షిల్లాంగ్, నవంబరు 29: ఇండో పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో డాకీవద్ద తూర్పు పాకిస్థాన్ పోలీసులు 30 మంది ఖాసీ కొండజాతివారిని అరెస్టుచేసి జైలులో వేశారు. తమ పౌరులను నిష్కారణంగా అరెస్టు చేసినందుకు అధిక్షేపణ తెల్పుతూ, అస్సాం ప్రభుత్వం తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసింది. వారిని వెంటనే విడుదలు చేయవలసిందని తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వానికి ఆ లేఖలో హెచ్చరిక చేయబడింది.

సరిహద్దున వున్న ప్రాంతాల విషయమై పాకిస్థాన్ పౌరులకు భారతీయ పౌరులకు తగాదా వస్తే, పోలీసులు కల్పించుకొని ఈ అరెస్టులు చేశారు. ఇకమీద ఏపక్షంవారుగాని బలప్రయోగానికి దిగకూడదనీ, తగాదాను పై వారికి నివేదించి పరిష్కారం చేసుకోవాలనీ, స్థానికజిల్లా అధికారులు తీర్మానించుకున్నారు.

పశ్చిమబెంగాల్ మంత్రి ఎన్నిక రద్దు

కలకత్తా, నవంబరు 29: పశ్చిమబెంగాల్ డిప్యూటీమంత్రి సత్యేంద్ర చంద్రఘోష్‌మల్లిక్ ఎన్నిక చెల్లదని పశ్చిమబెంగాల్ ఎన్నికల ట్రిబ్యునల్ నేడు తీర్పుచెప్పింది. అదే ద్విసభ్య నియోజకవర్గంనుంచి ఎన్నిక అయిన శిష్టజాతి అభ్యర్థి సుధీర్ మండల్ ఎన్నికకూడా రద్దు చేయబడ్డది.

నామినేషన్ నిరాకరించబడ్డ ఒక అభ్యర్థి పిటిషన్ ఫలితంగా ఈ నిర్ణయం చేయబడ్డది.

నవ్వులకు పోతే నువ్వులు

ఒస్టాన్‌బుల్, నవంబరు 29: అందాల పోటీలను ఏర్పాటు చేసినందుకుగాను కొంతమంది ప్రముఖ పత్రికా సంపాదకులను హత్యచేయాలని టర్కీలోని వీరమహ్మదీయబృందం ఒకటి కుట్ర పన్నినట్లుగా పోలీసులకు సాక్ష్యం దొరికింది. ఆచంపదలచిన సంపాదకుల పేర్ల జాబితా ఒకటి గతవారం పోలీసుల చేజిక్కింది. క్రిందటి శనివారంనాడు వతన్ పత్రికా సంపాదకుడు యాల్మాన్ ఈ బృందం చేతిలో తుపాకి కాల్పులకు గురిఅయాడు. కాని అదృష్టవశాత్తు అతను చావలేదు. ఈ కుట్రలకు రష్యన్ కమ్యూనిస్టులే ప్రేరకులనీ, వారికి పాకిస్థాన్‌కమ్యూనిస్టులు మధ్యవర్తులుగా తోడ్పడుతున్నారనీ, యాల్మాన్ ఆరోపణ చేశారు.

గుంటూరుజిల్లా సహకారసంఘ ప్రతినిధుల సమావేశం

గుంటూరు, నవంబరు 29: ఈ నెల 28 వ తేదీన శ్రీ మాజేటి గురువయ్య హైస్కూలులో శ్రీ ప్రగడ కోటయ్య ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతన ఈ జిల్లా సహకార సంఘాలయొక్క ప్రతినిధుల సమావేశం జరిగింది చేనేత సహకారసంఘ సభ్యులకు వడ్డీ లేకుండా రుణాలివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదనీ, ఆ సంఘాలలో చేనేత పారిశ్రామికులు ఇతోధికంగా చేరాలనీ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ బి. నరసింహం పట్నాయిక్ గారు తమ ప్రసంగంలో వివరించారు. చేనేత పరిశ్రమపట్ల మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా మద్రాసు శాసనసభల వైఖరిని ప్రోత్సహించాలని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు. స్వ. వి.

కృషికార్‌లోక్ పార్టీ సమావేశాలు

తెనాలి, నవంబరు 28: ఈ నెల 22 వ తేదీ రాత్రి కొల్లూరులో శ్రీ బి. వి. శివయ్యగారి అధ్యక్షతన కృషికార్ లోక్ పార్టీ అధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. తమ పార్టీ ఆశయాలను గురించి మద్రాసు శాసనసభ్యుడు శ్రీ గొతులచ్చన్నగారు ప్రసంగించారు. బాపట్ల తాలూకా నర్సాయపాలెంలో కూడా పై పార్టీవారి అధ్వర్యాన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు బి శివయ్య, గొతు లచ్చన్నగారలు ప్రసంగించారు. ఈనెల 24 వ తేదీన గుంటూరుజిల్లా కృషికార్ లోక్ పార్టీ సమావేశం రేపల్లెలో జరిగింది.

అధ్యక్షుడు: మీకు ప్రభుత్వంకంటె ఎక్కువ తెలిసినట్లున్నది.

శ్రీ రథ్: అవును అలాంటి విశేషతనకు చేరినట్లు ఒక మాజీమంత్రి నాకు తెల్పాడు.

అధ్యక్షుడు: దీనికి ప్రభుత్వం ఏమైన చెప్పగలరా?

శ్రీ దాతార్: ఇప్పుడే చెప్ప వీలు లేదు. కొన్ని దిగుమతి లైసెన్సులు దుర్వినియోగ మైనాయని ప్రభుత్వానికి తెలిసింది. కోర్టులకు సంబంధంలేని విచారణ జరుగుతోంది. సోదాలు, జిల్లా మేజిస్ట్రీట్ ఉత్తర్వుల ప్రకారం జరిగాయి. ఆ విషయమే కోర్టు ముందు ఉంది.

శ్రీ రెడ్డి ఇందులో మాజీమంత్రి శ్రీ హరికృష్ణమేహతాజీ ఉండబట్టి కదా, విచారణకు అడ్డాలు వస్తున్నవి?

అధ్యక్షుడు: ఆర్డర్! ఆర్డర్!

క్రీడారంగం:

ఇండియా - పాకిస్థాన్ నాలుగోటెస్టు డ్రా

వర్షం మూలంగా ఆట నిలుపుదల

కరాచీ, డిసెంబర్ 1: ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య నవంబర్ 28 న ప్రారంభమయిన నాలుగవ టెస్ట్ క్రికెట్ ఆట వానమూలంగా నిలిపివేయబడ్డది. ఆట డ్రాఅయినట్లుగా ప్రకటింపబడ్డది.

కరాచీ వర్షాలవల్ల ఆట నిన్న నిలిపివేయ బడ్డదని పాఠకులకు తెలిసిన విషయమే. నిన్నటినుంచీ వానకురుస్తూనే ఉన్నందువల్ల పేపాక్ గ్రౌండ్సు పూర్తిగా నీళ్లు నిండిపోయినది. చివరికోజయిన ఈ పోరాడూ ఆటను నిలిపివేయవలసి వచ్చింది. మొన్న రెండవరోజు ఆట ముగింపు వేళకు ఇండియా మొదటి ఇన్నింగ్సులో 6 వికెట్లు నష్టానికి 175 పరుగులు చేసింది. పాకిస్థాన్ మొదటిఇన్నింగ్స్ 344 పరుగులు.

ఇంతకుముందు జరిగిన మూడు టెస్టు ఆటలలోనూ ఇండియా రెండింట్లో గెలిచింది. పాకిస్థాన్ ఒక దాంట్లో గెలిచింది. ఇంకా ఒకటి జరగవలసి వున్నది.

బొంబై - పూనా సైకిల్ పందెం

బొంబాయి, డిసెంబర్ 1: బొంబాయి, పూనా రానూపోనూ సైకిల్ తొక్కేపందెం నిన్న ఇక్కడ జరిగింది. బొంబాయి మేయర్ గణపతి శంకర్ దేశాయ్‌గారు ఒక తుపాకిని పేల్చగానే 30 మంది పోటీదార్లు బయలుదేరారు. పోటీని బాంబే స్టీట్ సైక్లింగ్ ఎసోసియేషన్ అధ్వర్యాన రఫ్ రైడర్స్ నిర్వహించారు.

పోటీదార్లు మధ్యాహ్నానికి పూనా చేరి నేటి ఉదయం తిరిగి బొంబాయి బయలుదేరారు. మహారాష్ట్ర సైక్లింగ్ ఫెడరేషన్ ప్రతినిధి కావన్ వాగ్మారే 6 గం. 35 నిముషాల 20 సెకండ్లలో ఈ దూరాన్ని తొక్కి మొదటివాడుగా వచ్చాడు. అవినాశ్ దేశాయ్ 15 నిముషాలు ఆలస్యంగావచ్చి రెండవ వాడయినారు. మొత్తం 11 మంది మాత్రమే ఈ దూరాన్నంతా తొక్క కలిగారు. బొంబాయి, పూనాల మధ్య దూరం 120 మైళ్లు.

హైదరాబాదులో 400 మైళ్ల సైకిల్ పందెం

హైదరాబాద్, నవంబరు 30: సంస్థానంలోని ప్రముఖ చారిత్రాత్మక స్థలాలన్నిటినీ చుట్టపెడుతూ 400 మైళ్ల దూరం సైకిల్ తొక్కేపందేన్ని హైదరాబాద్ స్టేట్ సైక్లిస్ట్స్ ఎసోసియేషన్ డిసెంబర్ 20 న జరుపుతుంది. అది డిసెంబర్ 27 వ పూర్తి అవుతుంది. పోటీ హైదరాబాద్ నగర మధ్యలోఉన్న చార్‌మినార్ దగ్గర ప్రారంభమై జహీరాబాద్ (64 మైళ్లు), బీదర్ (20 మైళ్లు), ఉద్గిర్ (50 మైళ్లు), నాందేడ్ (72 మైళ్లు), బోధన్ (62 మైళ్లు), మెదక్ (66 మైళ్లు), మేడిచల్ (45 మైళ్ళు) లమీదగా తిరిగి చార్‌మినార్ కు (మరి 11 మైళ్ళు) వస్తారు.

పోటీలో గెలిచినవారికి హైదరాబాదు మిల్లుయజమానులసంఘంఅందమైన ఛాలెంజ్ ట్రోఫీని బహూకరిస్తుంది. పోటీకి 11 మంది పోటీదార్లు వచ్చారు. ఇందులో రీ గురు నాందేడ్ నుంచీ, రాయచూర్ నుంచి ఒక్కరూ పాల్గొంటున్నారు. వారిలో ప్రాంతాల వాళ్ళు కూడా బహుమతులను ఏర్పాటు చేశారు. స్వ. వి.

రైల్వే లహాకి

హైదరాబాదు, నవంబర్ 30:— నేడిక్కడజరిగిన ఆలిండియా రైల్వే హాకీ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో సౌత్ ఈస్టర్న్ రైల్వే చిత్తరంజన్‌లో కోవర్కపాస్ జట్టు 2 గోలులతో ఓడించింది. (2-0). డిసెంబర్ 7-వ ఫైనల్సు జరుగుంది. ఫైనల్సులో గెలిచినవారితో పోటీచేసే నిమిత్తం స్టేట్‌హాకీ అసోసియేషన్ యీ కింది జట్టును ఏర్పాటుచేసింది.

వజీర్ (కాప్టెన్), ముబారక్, ఖుద్దూస్ (జూనియర్), మిడిల్‌కా, బలవంత్, జగన్నాథ్. మంగయ్య, సులేమాన్; ఎక్స్‌ట్రాలు- ఇబ్రహీంఖాన్ అలెన్, నజీం, మహమద్ జూనియర్ నిరంజన్ వేలు. (స్వ. వి.)

యూనివర్సిటీల కుస్తీపోటీ

అమృతసర్, నవంబరు 29: నేడు ఇక్కడజరిగిన యూనివర్సిటీల కుస్తీ పోటీల ఫలితాలు ఈవిధంగా వున్నవి: మొదటి రౌండు—

ఫ్లయి వెయిట్ తరగతి—ఎం. ముల్లేశ్ (108 పౌన్లు. ఉస్మానియా) ఆర్. టి. దరోజే (నాగపూర్, 111) నూ, శ్రీనివాస్ (పంజాబ్ 109) ఎన్. కె. కురుకూరి (కర్నాటక్ 112) నీ ఓడించారు

బాంటం వెయిట్—కె. డి జాధవ్ (పూనా 122, ఒలింపిక్ విజేత) వి పి. సేసరీకర్ (కర్నాటక్ 122) నూ, క్రిపాల్ సింగ్ (పంజాబ్ 121) ఘనశ్యాందాస్ (కె నా రెస్ 122) నూ ఓడించారు.

ఫెదర్ వెయిట్—ఎస్ పి. సింగ్ (కె నా రెస్ 126) హంజా ఉస్మానియా 131) నూ, బి. బి భాగ్‌వార్ (పూనా 125) వి. అగార్కర్ (నాగపూర్ 129) నూ, ఎం. ఎస్. కాటగీ (కర్నాటక్ 128) యువరాజ్ సింగ్ (అలహాబాద్ 148) నూ ఓడించారు.

లైట్ వెయిట్—డి. ఖర్బాన్ (పూనా 137) లాల్ పాల్ సింగ్ (ఉస్మానియా 148) నూ, కమలా ప్రసాద్ (అలహాబాద్ 185) యు. ఎస్. వాఘోడ్కర్ (నాగపూర్ 140) నీ, పాఘు సింగ్ (పంజాబ్ 140) పన్నాలాల్ సింగ్ (కె నా రెస్ 138) నీ ఓడించారు.

వెల్టర్ వెయిట్—సి. పి. పాటిల్ (పూనా 154) ఎ. ఎస్. పాండే (నాగపూర్ 140) నీ, షేర్ సింగ్ (పంజాబ్ 156) బదరీప్రసాద్ (కె నా రెస్ 140) నీ ఓడించారు.

మిడిల్ వెయిట్—బి. ఎస్. రాయ్ (అలహాబాద్ 168) ఆర్. పి. సింగ్ (కె నా రెస్ 172) నూ, సర్దయాళ్ సింగ్ (పంజాబ్ 156) ఎస్. పి. కాశే (పూనా 168) నూ ఓడించారు.

లైట్ హెవీ వెయిట్—బి. పాటిల్ (పూనా 184) ఎస్. కె. తేవారీ (కె నా రెస్ 160) ని ఓడించారు.

హెవీ వెయిట్—రాం జన్మసింగ్ (కె నా రెస్ 212) మహేందర్ సింగ్ (పంజాబ్ 157) ని ఓడించారు.

రెండవ రౌండు- ఫ్లయి వెయిట్—బి. సి. మిరాశీ (పూనా 112) ఎం. ముల్లేశ్ (కర్నాటక్) నూ, శ్రీనివాస్ (పంజాబ్) ఎల్. కాంతిమిశ్రా (అలహాబాద్ 112) నీ ఓడించారు.

బాంటం వెయిట్—కె. డి జాధవ్ రాజ్ సింగ్ (అలహాబాద్ 122) నూ, క్రిపాల్ సింగ్ (పంజాబ్ 120) పి. బి. హంజే (నాగపూర్ 120) నీ ఓడించారు.

ఫెదర్ వెయిట్—బి. బి. భగత్ (పూనా 125) ఎస్. సింగ్ (కె నా రెస్ 126) నూ, రామ్‌లుభాయా (పంజాబ్ 134) ఎం. ఎస్. కాటగీని ఓడించారు.

లైట్ వెయిట్—డి. ఎస్. ఖర్బాన్ (పూనా) కమలాప్రసాద్ (అలహాబాదు)ను ఓడించాడు.

ధ్యాన్‌చంద్ హాకీ

న్యూఢిల్లీ, నవంబరు 30: నేడిక్కడ ధ్యాన్‌చంద్ హాకీ టూర్నమెంటులో భారతి విమానదళం జట్టు ఆర్మీహెడ్ క్వార్టర్స్ జట్టునూ (5-1), ఖాల్సా బ్లూస్ జట్టు సెంట్ స్టీఫెన్ కాలేజి జట్టునూ (6-0) ఓడించినవి.

హిందూపురం కో ఆపరేటివ్ స్టోర్సు కొత్త డైరెక్టర్ల ఎన్నిక

హిందూపురం, నవంబరు 25: క్రిందటివారంలో శ్రీ హెచ్. రామచంద్రరావుగారిఅధ్యక్షతనజరిగిన హిందూపురంకోఆపరేటివ్ స్టోర్సువర్తకసభ్య సమావేశంలో శ్రీయుతులు హెచ్ రామచంద్రరావు, ఎమ్ సిద్ధప్ప, కె. ఆర్. స